

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం శ్రీ సత్యసాయి

గురువారం, 13 నవంబర్ 2025

పేజీలు 18


## మీ పాపం కడుక్కోవడానికేనా..

# విగ్రహావిష్కరణ..?



పేదవాడి రెక్కల కష్టం ఎమ్మెల్యే సురేంద్రబాబు లిక్కరుకేనా...?

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం

కాలువలు తవ్వి 114 చెరువులకు నీరు ఇవ్వమంటే... బీటీపీ శంకుస్థాపన ఏంటి, ప్రారంభోత్సవం ఏంటో

మద్యం బాటిల్ పై వచ్చే ఆదాయం ఎమ్మెల్యే సురేంద్రబాబుకు చేరుతుంది

99పైసలకు ఎకరం భూములు ఇస్తారా

నూరుపాయలకు సోలార్లు ఇవ్వడం ఏంటి

పర్మిషన్లు లేకున్నా... క్వారీలు నడపడం ఎమ్మెల్యే కే దక్కుతుంది

బెల్టు షాపులు నీవి కాకపోతే ప్రెస్ మీట్ పెట్టే దమ్ము ఎమ్మెల్యే కి ఉందా?

**మంత్రులను తప్పుదోవ పట్టిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు....**

**-మాజీ ఎంపీ తలారి రంగయ్య**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :

**ఎమ్మెల్యే సురేంద్రబాబు చేసిన పాపాలను కడుక్కోవడానికి, ప్రజలను మభ్యపెట్టి విగ్రహావిష్కరణలు చేస్తున్నారని మాజీ ఎంపీ తలారి రంగయ్య ఎమ్మెల్యే పై ఘాటు విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పట్టణంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేస్తే, వాటిని ప్రైవేటీకరణ చేయడం దారుణమైన విషయమని తలారి రంగయ్య అన్నారు.**

బీటీపీ కాల్వ పనులు పూర్తి చేసి 114 చెరువులకు కృష్ణా జలాలు ద్వారా నీరు ఇవ్వమని ప్రజలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కోరుతుంటే, బిటిపి శంకుస్థాపన ఏంటో, ప్రారంభించడమేటో అర్థం కాలేదు అన్నారు. పేదవాడు రెక్కల కష్టంతో సంపాదించిన డబ్బులను ఎమ్మెల్యే సురేంద్రబాబు బెల్ట్ షాపు లిక్కర్లకే సరిపడుతుందన్నారు. మద్యం బాటిల్ పై 20 రూపాయల నుండి 30 రూపాయల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే పై మండిపడ్డారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలో వెళ్లిన బెల్ట్ షాపులే ఉన్నాయన్నారు. ఐదు కళ్ళు, యాటకల్లు, గ్రామాలలో ఉండే కొండలను వారి సంపాదన కోసం, పర్మిషన్లు లేకున్న, బ్లాస్టింగ్ చేసి కోట్ల రూపాయలు ఎమ్మెల్యే సంపాదించుకోవడం ప్రజలు గమనిస్తున్నారని తలారి రంగయ్య అన్నారు.

3





### ప్రైవేట్ స్కూల్ బస్సుల

# తనిఖీలు ముమ్మరం

**నిబంధనల మేరకు బస్సులు నడపాలి**

**ప్రమాదాలు అరికట్టడానికి ముందస్తు చర్యలు**

**ఆర్టీవో కార్యాలయ అధికారి ఉదయకుమార్ నాయుడు**

2లో

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్ కాలేజీ బస్సులను అధికారులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. ఇటీవల బస్సు ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటుం డడంతో ఆర్టీవో అధికారులు అలర్ట్ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న తనిఖీలలో భాగంగా సత్య సాయిజిల్లాలో కూడా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో తనిఖీలు చేపడుతు న్నారు. ఇందులో భాగంగా బుధవారం పుట్టపర్తి లోని పోలీస్ పేరెడ్ నందు పుట్టపర్తి నియోజకవర్గంలోని ప్రైవేట్ స్కూల్స్ కాలేజీల బస్సులను తెప్పించి ఆర్టీవో కార్యాలయ అధికారి ఉదయ్ కుమార్ నాయుడు నేతృత్వంలో

# 'బుల్లెట్' స్పీడ్‌తో..





- **శత జయంతి ఉత్సవాల పనుల పరిశీలన లో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ**
- **ఈనెల 13 లోగా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశం**

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :**

జిల్లా పరిపాలన యంత్రాంగం మొత్తానికి రథసారథి ఒకరు.. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు రథసారథి మరొకరు. ఒకరు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, మరొకరు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా.. తమ హెూదాలను మరచి... బుల్లెట్ వాహనంపై బుధవారం పుట్టపర్తి లో విస్తృతంగా పర్యటించి పనులను పరిశీలించారు. వివరాల్లోకి వెళితే... భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా... పుట్టపర్తిలో చేపట్టిన వివిధ పనులను పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ 'బుల్లెట్' పై

మిగతా 2లో





**తరచూ దొంగతనాలు పలు మిస్సింగ్ కేసులు**

### ఆసుపత్రిలో నిదురోతున్న

# నిఘానేత్రం..

**పర్యవేక్షించని అధికారులు...**

**పట్టించుకోని ఉన్నతాధికారులు**

**ఇటీవల ఆక్సిజన్ పైప్ కట్ చేసిన దుండగులు, నేడు విద్యుత్ కనెక్షన్ కట్ చేసిన వైనం**

**పేద రోగుల ప్రాణాలు గాలికి వదిలేశారు**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి దయనీయమైన పరిస్థితుల్లో కొనసాగుతోంది. ఇటీవల అత్యవసర వైద్య విభాగానికి సంబంధించిన ఆక్సిజన్ పైప్ ను కట్ చేసిన దుండగులు నేడు ఏకంగా అత్యవసర వైద్య విభాగానికి విద్యుత్ ప్రధాన లైన్ ను కట్ చేసి ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారు. ఈ విషయం గుట్టు చప్పుడు కాకుండా అనగదొక్కేందుకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులోని ఉన్నతాధికారులు పెద్ద ఎత్తున ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం అత్యవసర వైద్య విభాగంలో విద్యుత్ లేక సేవలు కొన్ని గంటల పాటు పూర్తిగా ఆగిపోయాయి. అసలు ప్రభుత్వ సర్వజ న ఆసుపత్రిలో నిఘానేత్రం ఏమి చేస్తోంది అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారిం ది. అదేవిధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రధాన విభాగంలో సోమవారం అర్ధరాత్రి ప్రారం భమైన ఓ మహిళ దొంగ వ్యవహారం తీవ్రదుమారం రేపింది. మంగళవారం తెల్లవారుజామున వరకు ఆమె భారీ మొత్తంలో ఓ వ్యక్తి నుంచి నగదును ఎత్తుకెళ్లిందని తీవ్రమైన ఘర్షణల నేపథ్యంలో ఆసుపత్రి ప్రాంగణం అంత మారుమోగిపోయింది.

మిగతా 3లో

## తెదేపా కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఇటీవలే అనారోగ్యంతో హీరేహాళ్ కు చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త అంగడి సీనప్ప మృతి చెందిన విషయం విధితమే... ఈ నేపథ్యంలో కార్యకర్త కుటుంబాన్ని బుధవారం ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసాని ఇచ్చారు.. అనంతరం పార్టీ కార్యకర్త భీమన్నా ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి భీమన్న భార్య మానమ్మకు రూ.ఐదు లక్షలు పార్టీ తరఫున ఇచ్చినట్లు కన్వీనర్ తెలిపారు. ఆయన వెంట పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, శ్రీరాములు, దొడగట్ట మాజీ సర్పంచ్ రామాంజనేయులు, హీరేహాళ్ తిప్పేస్వామి పాల్గొన్నారు.

## భయాందోళనలో బాలికలు

### పాఠశాల ఆవరణలో సంచరిస్తున్న పాములు



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని బాలికల పాఠశాల క్రీడా ప్రాంగణంలో పరిసర ప్రాంతాల నివాసులైన వారి వులు ఆవులు దూడలు పాఠశాల క్రీడా ప్రాంగణంలోనికి ప్రవేశించి బాల బాలికలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. అంతేకాకుండా మొన్నటి వర్షాలకు క్రీడా ప్రాంగణంలో అధికంగా గడ్డి పెరగడంతో క్రీడా ప్రాంగణంలో పాములు సంచరిస్తున్న సంగతిని గమనించాం అంతేకాకుండా పాము పిల్లను, ఒకదాని చంపడం కూడా జరిగింది పాఠశాల విధ్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి ఎటువంటి హాని జరగకుండా తగు చర్యలను చేపట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వనజ, పాఠశాల కమిటీ చైర్మన్ రమేష్, ఉపాధ్యాయ బృందం భాగ్యమ్మ, మూర్తి, ప్రసన్న, అరుణ, విజయ కుమారి, ప్రభావతి, శివమ్మ, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, కృష్ణారెడ్డి, రమేష్, వెంకటేశులు తెలియజేశారు.

## ఐఐటి అంతర్రాష్ట్ర ఒలంపియాడ్ పోటీలు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఈ అభ్యాస అకాడమీ హైదరాబాద్ వారి సహకారంతో ఒలంపియాడ్ ఐఐటి అంతర్రాష్ట్ర ఒలంపియాడ్, ప్రతిభ పరీక్ష ఏ-మ్యాట్ (ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్) పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులతో అక్టోబర్ 18వ తేదీన నిర్వహించిన అంతర్రాష్ట్ర ఒలంపియాడ్ పోటీ పరీక్షలకు 1000 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలలో శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని పీ. దీక్షిత మొదటి స్థానం, ఐదవ తరగతి విద్యార్థి కే చరణ్ సాయి మూడవ స్థానం, మూడవ తరగతి విద్యార్థి జీ మధుసూదన్ మొదటి స్థానాలను కైవసం చేసుకుని తమ సత్తా చాటినట్లు శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరచి తమ పాఠశాలను మండల కీర్తిని చాటిన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు వేముల సుమా అభినందించారు.

## నేడే శ్రీ విఘ్నేశ్వర ధ్వజస్తంభ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో "స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ విశ్వ వాసు నామ సం" దక్షిణాయన శరదృతే, కార్తీక మాస బహుళ నవమి గురువారం శ్రీ విఘ్నేశ్వర ధ్వజస్తంభ ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా విశేష కార్యక్రమాలు నిర్వహించబడును. కార్యక్రమ వివరాలు గురువారం ఉదయం 8:30 నుండి సంకల్పం, మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, ఆలయ సంప్రోక్షణ, నవగ్రహారాదన, కళశస్థాపన, 10:30 గంటలకు మూలవిరాట్ కు ఏకవార, పంచామృతరుద్రాభిషేకం, గణపతి హెూమం, (అష్ట ద్రవ్యాలతో) నవగ్రహ హెూమం, మహా సుదర్శన హెూమం, బలి, పూర్ణాహుతి 12:30 గంటలకు మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించబడని కావున భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు.

## మూడు చక్రాల మోటర్ వాహనాల కోసం దివ్యాంగుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

### -ఏడి జి.అర్చన

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : దివ్యాంగుల స్వతంత్ర్య, ఆత్మనిర్భరత, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం లోకోమోటర్ దివ్యాంగత్వం కలిగిన అర్హులైన వారికి వందశాతం సబ్సిడితో మూడు చక్రాల మోటారు వాహనాల మంజూరు కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ ఏడి జి.అర్చన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మోటారు వాహనాల కోసం ధరఖాస్తు చేసుకునే దివ్యాంగులకు నవంబర్ 25, 2015 నాటికి 18 నుండి 45 సంవత్సరాలు మధ్య వయస్సు ఉండాలన్నారు. ఒకటి లేద రెండు కింద భాగాలు. ప్రభావితమై 70శాతం లేదా అంతకంటే ఎఉ్కవ లోకోమోటార్ దివ్యాంగత్వం ఉండాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దివ్యాంగుడై ఉండాలని, వాహనం నడపటానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రభుత్వం లేదా ప్రైవేట్ సంస్థల ద్వారా మోటార్జెడ్ వాహనం పొందకూడదని, అతని పేరు వాహనం ఉండకూడదని తెలిపారు. జీవితం ఒక్కసారి మాత్రం మూడు చక్రాల మోటారు వాహనం ఇస్తారని, సహాయ ఉపకరణములతో నడవని వారు అర్హులు కాదన్నారు. గ్రాడ్యుయేషన్ లేదా అంతకంటేపై స్థాయి కోర్సులు రెగ్యులర్‌తో పద్ధతితో చదువుతున్న విద్యార్థులు అర్హులని, స్వయం ఉపాధి, వ్యవసాయ రంగాలు లేదా కనీసం సంవత్సరం అనుభవం ఉన్న జీతం పొందుతున్న వారు అర్హులని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు (ఏపీడిఏఎస్‌సిఏసీ) అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తులను జిల్లా ఎంపిక కమిటి జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన పరిశీలించి..వాహనాల మంజూరు బడ్జెట్ లభ్యతపై ఆధారపడి ఉంటుందని ఏడి తెలిపారు. ధరఖాస్తుతో పాటు దివ్యాంగులు వికలాంగుల ధృవపత్రం (సదరం), ఆధార్‌కార్డు, ఎన్.సి.సి సర్టిఫికెట్, కుల ధృవీకరణపత్రం, తాజా ఆదాయ ధృవపత్రం, బోనాఫైడ్ సర్టిఫికెట్,పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఇంతకు ముందు వాహనం పొందలేదని స్వీయ ప్రకటన పత్రాలను జతచేయాలని ఏడి తెలిపారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేయడానికి ఈనెల 25 చివరి గడువు అని ఏడి తెలిపారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సుల

# తనిఖీలు ముమ్మరం

▸▸ మొదటి పేజీ తరువాయి

తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రైవేట్ స్కూలు కాలేజీ బస్సులు నడిపే విధంగా చర్యలు చేపడుతున్నారు.

**ప్రతి బస్సును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం....**

**ఆర్టీవో అధికారి ఉదయ్ కుమార్ నాయుడు**

సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 560 ప్రైవేట్ స్కూలు మరియు కాలేజీ బస్సులు నడుస్తున్నాయన్నాయని ఆర్టీవో కార్యాలయ అధికారి ఉదయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో తనిఖీలు చేపట్టామన్నారు. ఆయా నియోజకవర్గ కేంద్రాలకు బస్సులను రప్పించి నిబంధన మేరకు నడుచుకుంటూ ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఫైర్ ప్రమాదం జరిగితే వాటి



నివారణకు బస్సులో ఏర్పాటు చేసుకోవలసిన పనిముట్లను, వాహనాల ఫిట్నెస్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పర్మిట్ తో పాటు ప్రధానంగా అత్యవసర ద్వారం ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల బస్సు ప్రమాదాలు తరచూ జరుగుతుండడంతో ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా నిబంధనలో ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు కూడా తప్పు అన్నారు. ప్రతి ప్రైవేట్ స్కూల్ లేదా కాలేజీ యజమాని కచ్చితంగా నిబంధనలు పాటించి ప్రమాద నివారణకు కృషి చేయాల్సిన బాధ్యత కూడా వారిపై ఎంతైనా ఉందన్నారు. ప్రతి యజమాని మానవతా దృక్పథంతో కూడా ఆలోచించి బస్సులను కండిషన్ లో ఉంచి నడిపితే ప్రమాదాలను నివారించడానికి వీలుంటుందన్నారు.

## "బుల్లెట్" స్పీడ్‌తో..

▸▸ మొదటి పేజీ తరువాయి

జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ను వెనక కూర్చో బెట్టుకొని... పుట్టపర్తి లోని పెట్రోల్ బంక్ వద్ద నుంచి మొదలుపెట్టి, పెరేడ్ గ్రౌండ్ దారిలో ఎడమవైపు పార్కింగ్ ఏరియా, పోలీస్ పెరేడ్ గ్రౌండ్, వెస్ట్ గేట్ వద్ద చింత తోపు, చిన్నపల్లి స్కూల్ వద్ద పార్కింగ్ ఏరియాలలో చేస్తున్న ఏర్పాట్లను, భద్రతా పరంగా తీసుకోవా ల్సిన చర్యలను కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కింగ్ ఏరియాలలో మరుగు తాత్కాలిక మరుగు దొడ్లు, తాగునీరు, ముఖ్యంగా లైటింగ్ ఏర్పాట్లను 13వ తేదీ లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మున్సి పల్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్తు, పంచాయతీ శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసి పారిశుధ్యాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఎయిర్ పోర్టు, హెలిపాడ్, రైల్వే స్టేషన్, కర్ణాటక నాగేపల్లి నుంచి పుట్టపర్తి వచ్చే రోడ్డు, ఎయిర్ పోర్ట్ నుంచి గణేష్ సర్కిల్ వరకు రోడ్డు పక్కన జంగిల్ క్లియరెన్స్ చేసి, చెత్తను, విరిగిపోయిన కొమ్మలను తొలగించి అద్దంలా ఉంచాలని సూచించారు. చిత్రావతి నది ఆవలి వైపు చదును చేసి, గ్రావెల్ వేసి అభివృద్ధి చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల వద్ద కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలు బయట ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను ఎక్కడెక్కడ పార్కింగ్ ఏరియాలలో ఉంచాలో తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అక్కడ ఒక హెల్ప్ డెస్క్, పురుషులు, మహిళలకు విడివిడిగా తాత్కాలిక మరుగుదొడ్లు, అవి తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పార్కింగ్ ఏరియా వద్ద అవసరమైన మేరకు లైటింగ్ ఉండాలని సూచించారు.

అలాగే 24- 7 ప్రకారం తాగు నీరు అందుబాటులో ఉంచాలని ఇందుకు షిఫ్టుల వారీగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతిచోట ఫుడ్ అరేంజ్మెంట్స్ ఉండాలని, ఆహారం తిన్న తర్వాత ఎక్కడపడితే అక్కడ పడి వేయకుండా డస్ట్ బిల్స్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పబ్లిక్ హెల్త్, పంచాయతీ అధికారులను ఆదేశించారు.

అనంతరం హిల్ యు స్టేడియంలో జరుగుతున్న పనులను కలెక్టర్, ఎస్పీలు పరిశీలించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఆర్టీఓ కరుణసాగర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, పబ్లిక్ హెల్త్ డిఈ నరసింహ, డిపిఓ సమత, తహసీల్దార్ కళ్యాణ్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్వ గ్రామ సభలు పకడ్బందీగా చేపట్టాలి

### డీపీఓ నాగరాజు నాయుడు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్వామిత్వ సర్వే పూర్తయిన గ్రామ కంఠాల్లో ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి వాటిలో తప్పులు సరిదిద్దున తరువాతే ప్రజలకు పంపిణీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు తెలిపారు. బుధవారం మండలంలోని పెద్ద కౌకుంట్ల పంచాయతీలోని మైలారం పల్లి లో నిర్వహించిన గ్రామసభలో డిపిఓ నాగరాజు నాయుడు పాల్గొన్నారు. పంచాయతీరాజ్, సర్వే డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 30 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఇందులో పాల్గొని సర్వే వివరాలు సరిచూసుకోవాలని, ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వాటిని సరిదిద్దున తర్వాతే ప్రాపర్టీ సర్టిఫికెట్లు అందజేయాలని అధికారులకు సూచించారు. ఆయన చేతుల మీదుగా ప్రజలకు ప్రాపర్టీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, వీఆర్వోలు గోపాల్, వెంకట నాయుడు, గ్రామ సర్వేయర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ

### వైసీపీ నాయకులు భారీ ర్యాలీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో వైఎస్సార్సీపీ ఇంచార్జ్ దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ స్థానిక పార్టీ కార్యాలయం నుండి తహాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన వ్యక్తం చేస్తూ కాలి నడకన ఉద్యమ భారీ ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా ఇంచార్జి దీపికమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైద్య విద్య అందరికీ అందుబాటులో ఉండాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయడం, వైద్య విద్య చదువుకోవాలని ఆశించే విద్యార్థుల కలలపై, వారి భవిష్యత్తుపై నీళ్ళు చల్లడమే అని, ప్రభుత్వం వెంటనే ఈ ఆలోచనను విరమించుకోవాలని ఓటమి ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైసీపీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ పాపం కడుక్కోవడానికేనా విగ్రహావిష్కరణ..?

▸▸ మొదటి పేజీ తరువాయి

బెల్ట్ షాపుల ద్వారా బాటిల్ పై 20 రూపాయల నుండి 30 రూపాయలు ఎమ్మెల్యే తీసుకోవడం లేదని, విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చెప్పే దమ్ము ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఉందా అని ఎమ్మెల్యే పై తలారి రంగయ్య విరుచుకుపడ్డారు. కంబదూరు మండలంలో ఇసుక, మద్యం, మట్టి, టిడిపి నాయకులు, ఎమ్మెల్యే సురేంద్రబాబు, దోచుకుంటున్నారని, నేను బహిరంగంగా ఆరోపిస్తున్నానని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. 99పైసలకు ఎకరం భూములు ఇస్తారా, చలామణిలో లేని కరెన్సీని ఎలా చూపిస్తున్నారు. నూరు రూపాయలకి ఎకరాలు భూములు ఇచ్చి కూలర్లు ప్రాజెక్టులు తెస్తున్నారని ఇది ఎట్లా సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర మంత్రులను సైతం తప్పుదావ పట్టిస్తూ, మంత్రుల చేత అబద్ధాల ప్రకటనలు ఎమ్మెల్యే సురేంద్రబాబు చేస్తున్నారని ఈ విషయం ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తానని, సంపద సృష్టిస్తున్నానని, పేదవానికి నష్టం జరిగే విధంగా ఎమ్మెల్యే చేస్తున్నారని రంగయ్య మండిపడ్డారు. మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేస్తే, పేద విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను డాక్టర్లను ఎలా చేస్తారని, మాజీ ఎంపీ తలారి రంగయ్య వాపోయారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కోటి సంతకాలు కోటి కుటుంబాలు కోటి గొంతులతో ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ, భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించామని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్ నాయుడు, కన్వీనర్లు గోళ్ల సూరి, ఎమ్మెస్ రాయుడు, సుధీర్, హనుమంత రాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్కి హరి, జంబుగుంపల తిప్పేస్వామి, పాలాక్షి, టైలర్ వన్నూరుస్వామి, మల్లాపురం మల్లి, తదితరులు పాల్గొన్నారు.




## గంగవరం గ్రామంలో రీ సర్వే పై గ్రామసభ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రీ సర్వే అయిన గంగవరం, కోనంపల్లి గ్రామాలలో బుధవారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొని నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో ఎక్స్ టెంట్ వేరియేషన్, జాయింట్ ఎల్పిఎంఎస్ ల పైన సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలను తీసుకోవడం జరిగింది. మొత్తంగా రెండు గ్రామాల్లో 9అర్జీలు రావడం జరిగిందన్నారు. సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజశేఖర్, సర్వేయర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో నిదురోతున్న నిఘానేత్రం..

▸▸ మొదటి పేజీ తరువాయి

పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేయడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం ఇదేమి దౌర్భాగ్యం అనే పరిస్థితికి దిగజారింది. సీసీ కెమెరాలు ఉన్న అవి కేవలం నామమాత్రంగానే ఉన్నాయని వాటి పనితీరు అంతంత మాత్రమే ఉందంటూ విమర్శిస్తున్నారు. వీటికి ఒక ప్రధానమైన అధికారి తన చెప్పు చేతల్లో ఉంచుకొని ఆసుపత్రిని భ్రష్టు పట్టించడంలో ఆమె కీలకంగా వ్యవహరిస్తుందని విమర్శిస్తున్నారు.

ఇటీవల ఓ ఘర్షణకు సంబంధించి ఆసుపత్రి ప్రాంగణంలోని అత్యవసర వైద్య విభాగంలో ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడిన ఘటనకు సంబంధించి సీసీ ఫుటేజ్ ను ఒక వర్గం వారు మరో వర్గం పై ఫిర్యాదు చేసేందుకు ఏకంగా న్యాయమూర్తి వద్దకు దానిని తీసుకువెళ్లారని దీంతో ఆసుపత్రి వర్గాలు ఏమి చేస్తున్నారంటూ వారిపై చివాట్లు పడినట్లుగా తీవ్ర దుమారం రేపింది. అసలు ఆసుపత్రి వ్యవహారం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో ఉన్న సమయంలో కనీసం జిల్లా ఆసుపత్రిని పర్యవేక్షించండి మహాప్రభువు అంటూ కోరుతున్నారు.

రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ విధులు నిర్వహించాల్సిన ఒకరు కాదు ముగ్గురు అధికారులు వీరికి అదనంగా అడ్మినిస్ట్రేటర్ సూపర్ ఇంటెండెంట్ ఇంతమంది ఉంటే కనీసం ఒక్కరు కూడా బాధ్యతగా వ్యవహరించే పరిస్థితి కనిపించడం లేదు. వీరి వ్యవహారం కాస్త ప్రజల ప్రాణాల మీదకు తీసుకొస్తుందని అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రావాలంటేనే వీరి నిర్లక్ష్యపు వ్యవహారంతో ఆసుపత్రి అంటేనే భయపడే పరిస్థితి దాపురించింది. వీరికి వత్తాసుగా ప్రజాప్రతినిధులు కూడా వ్యవహరిస్తున్నారనే అనుమానం కూడా కలుగుతుంది. కేవలం చుట్టపు చూపుగా వ్యవహరిస్తూ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అలా అలా వచ్చి వెళ్ళిపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

**"నేటి దినపత్రిక సూర్య" అనేకమార్లు హెచ్చరించినా..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని దౌర్భాగ్యమైన పరిస్థితి పై నేటి దినపత్రిక సూర్య నిత్యం హెచ్చరికలను రోగుల బాధలను వినిపిస్తూ అనేక సార్లు అధికారులను హెచ్చరించింది. కానీ వారి మొద్దు నిద్రకు తీవ్రమైన నిర్లక్ష్యానికి హద్దు అదుపు లేకుండా పోవడంతో వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వారి మాట కనీసం కిందిస్థాయి ఉద్యోగులు కూడా వినే పరిస్థితి కనిపించడం లేదు. వీరే సరిగా విధులకు హాజరు కారు వీళ్లు చెబితే మేము వినాలా అంటూ వారి పైనే కిందిస్థాయి ఉద్యోగులు డైరెక్ట్ గా దాడులకు పాల్పడుతున్నారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శిస్తున్నారు.

## ఇంటింటి చెత్త సేకరణ పై డీపీఓ ఆరా



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామంలో రోజు ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతోందా అని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు క్షేత్రస్థాయిలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. బుధవారం మండలంలోని మోపిడి గ్రామంలో డీ పీ ఓ నాగరాజు నాయుడు పంచాయతీ కార్యదర్శి వెంకటేషులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోజు చెత్త సేకరణకు క్లాప్ మిత్రులు చెత్త బండితో వస్తున్నారా అని గ్రామంలో ఆరా తీశారు. ఇంటితోపాటు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త పోగుచేసి క్లాప్ మిత్రులకు అందించి వారికి సహకరించాలన్నారు. మురికి నీటి నిల్వలతో దోమల వ్యాప్తి చెందుతాయని, వృధా నీటి నిల్వలు లేకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. తాగునీటి నిర్వహణపై ప్రజలకు వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల సిద్దప్ప, మాజీ సర్పంచ్ జంగిడి గోవిందు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి - కలెక్టర్

### సామూహిక గ్రహాలను ప్రారంభించిన కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే



గుత్తి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్హులైన పేదల ప్రజల గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణ సమీపంలో ని నేమతాబాద్ లో రాష్ట్రంలో మూడు లక్షలు గృహనిర్మాణాల్లో భాగాంగ యంపి అంబిక లక్ష్మీనారాయణ, గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సామూహిక గృహ ప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17నెలలో 3లక్షల ఇళ్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 9954 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా చాల గృహనిర్మాణాలు రకరకాల దిశలో ఉన్నాయని అలాంటి గృహలు నిర్మాణం చేసుకునేందుకు మూడు నెలలు అవకాశం ఉందన్నారు. మంజూరైన గ్రహాలను మార్చి 2026లోగా పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎవరైతే అర్హులైన వారికి ఇళ్లు లేకుంటే అలాంటి వారు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా అర్భన్, అహూడ క్రింద నిధులు వచ్చేలా కృషి చేస్తామన్నారు. అనంతరం యంపి, ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల పెద ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించాలని ధృడ సంకల్పంతో 17నేలలకే 3లక్షల ఇళ్లు పూర్తి చేశారన్నారు. పెద ప్రజలు వారి కుటుంబాలు బాగుండాలని మధ్యలో ఆగిపోయిన గృహ నిర్మాణాలు పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 3లక్షల గృహలకు 7500కోట్లు నిధులు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. వీటితో అమలు అవుతున్న పలు సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాధవ్, ఆర్డిఓ శ్రీనివాసులు, జిల్లా అధికారులు తహశీల్దార్ పుణ్యవతి, హౌసింగ్ అధికారులు ఆర్ ఐ హనుమాన్ ప్రసాద్, వీఆర్వో సురేంద్ర, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీన, బర్ధివలి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇప్పేరులో ఆముదం పంట కోత ప్రయోగం.

### మండల వ్యవసాయ అధికారి శుభకర్.



కూడేరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇప్పేరు రెవెన్యూ గ్రామాల యందు బుధవారం ఆముదము పంట కోత ప్రయోగం చేపట్టారు. క్రాప్ కటింగ్ ఎక్స్పిరిమెంట్ వ్యవసాయ సహాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్,మండల వ్యవసాయ అధికారి శు భకర్,తో కలిసి పరివేక్షణ చేయడం జరిగినది 10x10 మీటర్ల ప్లాట్లో పంట దిగుబడి 4.250 కిలోగ్రాములుగా నమో దైంది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ,జే.రాఘవేంద్ర, రైతు సేవ కేంద్రం అసిస్టెంట్,ఎస్. రాజ్‌కుమార్ నాయక్, వీఆర్‌ఏ ఆంజనేయులు,గ్రామ రైతులు పాల్గొన్నారు..

## కేటీఎస్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల కార్యవర్గ సమావేశం

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : రాయదుర్గం స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పూర్వ విద్యార్థి సంఘ కార్యవర్గ సమావేశం జరగబోతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇటీవలే కే. టి. యస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం రిజిస్టర్ కాబడినదని, దీని మొదటి సమావేశం శుక్రవారం జరుగుతున్నందున కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థులు ఎవరైనా ఈ సమావేశానికి హాజరు కావచ్చునని ఆయన తెలిపారు. కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు తగిన సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి అవసరమైన వాతావరణాన్ని ఏర్పరచాల్సిందిగా కోరుతున్నామన్నారు. అదే రోజున కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయంతో సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్నదని దీనికి పూర్వ విద్యార్థులందరూ ఆహ్వానితులేనని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## ప్రారంభోత్సవానికి నోచుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.




బొమ్మన హాల్, మేజర్ న్యూస్: బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు కోటి రూపాయలు వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. దీంతో నూతన ఆరోగ్య కేంద్రం ఊరు బయట నిర్మాణం చేపట్టడంతో తాగుబోతులకు నిలయంగా మారింది. ఆస్పత్రి కాంపౌండ్ లోనే మందుబాబులు తాగిన కాళీ సీసాలు, బాటిల్స్ అక్కడే పారి వేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించవలసిన అవసరం ఎంతైనా ఉంది.


**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**

**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No. | 275 to 277/15th FC/ General Funds/2025-26/TO |
| 2. | Scope of Work | Providing of CC Roads in various places in the town |
| 3. | No.of Works | 3 Nos |
| 4. | Estimate Cost | **Rs. 4.10 to 100.00 Lakhs** |

**Note:** The details of tender may be seen on e-procurement market Place available @ https:// tender.apeprocurement.gov.in

**Commissioner Municipal Corporation ANANTAPURAMU.**

## మెడికల్ కళాశాలకు అదనంగా 15 పీజీ సీట్లను మంజూరు చేసిన ఎన్ఎంసి

### హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయశ్రీ, సిబ్బంది



అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇదివరకు మొత్తం 121 పీజీ సీట్లు ఉండగా ఇప్పుడు కొత్త సీట్ల రాకతో వాటి సంఖ్య 136 కు చేరుకుంది. పీడియాట్రిక్స్ కు 4, గైనిక్ కు 4, అనస్తీసియా కు 4 అదనపు సీట్లు మరియు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి నూతనంగా 3 సీట్లను మంజూరు చేసిన జాతీయ మెడికల్ కమిషన్. కొత్త సీట్ల రాకతో ప్రస్తుతం పీడియాట్రిక్స్ కు 8, గైనిక్ కు 16 మరియు అనస్తీసియా కు 10 సీట్లు ఉన్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా గైనిక్ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శంషాద్ బేగం, పీడియాట్రిక్ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డాక్టర్ సౌరి, ఎన్ఎంసి కమిటీ సభ్యు లైన డాక్టర్ ప్రవీణ్ దిన్, ప్రవీణ, పద్మ శ్రావణి, తదితరులు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయశ్రీ, సూపర్డెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ షారోన్ సోనియా లను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ సుచిత్ర, డాక్టర్ పాత్రుడు,డాక్టర్ భాస్కర్, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ మధుసూదన్, డాక్టర్ రేణుక, డాక్టర్ నిస్సార్ బేగం మరియు డాక్టర్ సౌజన్య పాల్గొన్నారు.

## 104 వాహనాల ద్వారా మెరుగైన వైద్యం అందించాలి

### డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి.




అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురంలో డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఈ బి దేవి తన కార్యాలయంలో 104 వాహనాల సేవలు కు సంబంధించి సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ.. 104 సిబ్బంది సమయపాలన పాటించాలని ఉదయం 9, గంటల నుంచి సాయంత్రం 4 గంటలు దాకా వాహనంతో పాటు సంబంధిత సిబ్బంది వైద్యాధికారి, స్టాఫ్ నర్స్, కంప్యూటర్ ఆపరేటర్, ల్యాబ్ టెక్నీషియన్, ఫీల్డ్ సిబ్బంది, క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశాలు తప్పకుండా ఉండి క్యాంపు నిర్వహించే స్థలానికి ప్రజలకు మొబలైజేషన్ చేయాలని అన్ని వైద్య చికిత్సలు నిర్వహించి ఏ రోజుకు ఆరోజు ఆ యాప్ నందు రిపోర్ట్స్ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. వైద్య సేవలు ముఖ్యముగా గర్భవతులు బాలింతలు చిన్న పిల్లలు ,దీర్ఘ వ్యాధిగ్రస్తులు, షుగర్, బిపి,మొదలగు వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారికి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు, అలాగే క్యాంప్ నిర్వహించు గ్రామాలలో స్కూల్ పిల్లలకు స్క్రీనింగ్ నిర్వహించి వారికి వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది ఉదయం 9, గంటల నుంచి సాయంత్రం 4, గంటల లోపల శిబిరాలలో లేకపోయినా మరియు యాప్ లో రిపోర్ట్ చేయకపోయిన తగిన చర్యలు తప్పవని డిఎం అండ్ హెచ్ ఓ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డా.విష్ణుమూర్తి, 104 వాహన జిల్లా మేనేజర్ కిశోర్ నాయుడు పాల్గొన్నారు.

## కష్టపడిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది - ఎమ్మెల్యే



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :గుంతకల్లు పట్టణం బలిజ కల్యాణమండపం నందు గుంతకల్లు నియోజకవర్గం మండల క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంకు ముఖ్య అతిథులుగా గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా మొదటగా మండల క్లస్టర్, యూనిట్ బూత్ కమిటీ చేత ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్యంగా ఈ సియుబి సిస్టమ్ చాలా బాగా పని చేసింది. అలాగే పార్టీ కోసం కష్టపడిన వారే ఈరోజు ఇక్కడ ప్రమాణస్వీకారం చేశారు కాబట్టి ఎప్పుడు కూడా టీడీపీ పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుంది. ఎవరికి పదవులు వచ్చిన రాకపోయినా నిరాశ పడకుండా ఉండాలని రాబోయే రోజుల్లో అందరు కలసి కట్టుగా పని చేసి స్థానిక ఎన్నికల్లో మన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

### ఇప్పటి నుంచే విద్యార్థులను ప్రధాన పరీక్షలకు సన్నద్ధం చేయాలి

### ఏబీసీడబ్ల్యూవోలకు జిల్లా బీసీ సంక్షేమశాఖ డి.డి ఖుష్బు కొఠారి ఆదేశం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని బీసీ సంక్షేమ వసతి గృహాల్లోని వసతి పొందుతూ.. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రత్యేక దృష్టి సారించాలని ఏబీసీడబ్ల్యూవోలకు జిల్లా డి.డి ఖుష్బు కొఠారి ఆదేశించారు. బుధవారం ఆమె తన చాంబర్‌లో అనంతపురము, కళ్యాణదుర్గం, తాడిపత్రి ఏబీసీడబ్ల్యూవోలు సుబాషిణి, గంగాద్రి, రంగమ్మతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిడి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులను ప్రధాన పరీక్షలకు నవంబర్ నుంచే సన్నద్ధం చేయాలని.. విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్ వార్డెన్లు నిర్వహించాలని, ట్యూటర్లు ద్వారా తరగతులను చెప్పించాలన్నారు. చదువులో వెనుకబడిన ఉన్నవారిని..సీ,డి గ్రేడ్లుగా గుర్తించి..అలాంటి విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించడానికి.మెటిరియల్‌ను అందించాలని సూచించారు.



ఐఐటీ,నీట్ కోచింగ్‌లకు ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించాలని సూచించారు. ఇటివల జిల్లాకు వచ్చేసిన బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర సెక్రటరి సత్యనారాయణ అనేక ఆదేశాలు ఇచ్చారని..కచ్చితంగా వాటిని పాటించాలన్నారు. వసతి గృహాల్లో జరుగుతున్న మరమ్మత్తులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయటానికి ఇంజనీరింగ్ అధికారులతో.. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని.ఏబీసీడబ్ల్యూవోలకు సూచించారు. వసతి గృహాల వార్డెన్లు తప్పనిసరిగా విధులు నిర్వహించే మండల కేంద్రాల్లోనే నివాసముండాలని. డ్యూటి సమయంలో వసతి గృహాల్లో తప్పనిసరిగా ఉండాలని...విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఏవైనా సంఘటనలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో కార్యాలయంలో సూపరింటిండెంట్ ఆంజినేయులు పాల్గొన్నారు.






## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై హోరెత్తిన "ప్రజాఉద్యమం"

### ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గళమెత్తిన వైసీపీ శ్రేణులు

### మెట్టు విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

### ర్యాలీ అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం "ప్రజాఉద్యమం " హోరెత్తింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ శ్రేణులు గళమెత్తారు. పార్టీ ఆదేశాలతో వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ. యువనాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి తన ఆధ్వర్యంలో పార్టీ ఎస్ఈసీ సభ్యులు గౌని ఉపేంద్ర రెడ్డి, మరో జాయింట్ సెక్రెటరీ కె. ఉషారాణి, నియోజకవర్గ పరిశీలకులు ఎల్ఎం మోహన్ రెడ్డి, మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న తో కలిసి పట్టణంలోని వినాయకసర్కిల్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి చేపట్టిన ధర్నాలో మెట్టు విశ్వనాథ్ రెడ్డి ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ను కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పీ3 విధానం వల్ల మెడికల్ విద్యను అభ్యసించాలన్న పేదింటి విద్యార్థుల కల కలగానే మిగిలి పోతుందని ఆరోపించారు. పేదింటి పిల్లలకు వైద్య విద్య అందకుండా కుట్రలకు పాల్పడడం సిగ్గు చేటని విమర్శించారు.విద్య, వైద్యం తదితర ప్రభుత్వ వ్యవస్థలన్నింటినీ ప్రైవేటీకరణ చేస్తే ఇక ప్రభుత్వం ఎందుకని నిలదీశారు. 15 ఏళ్ల ముఖ్యమంత్రి అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో చెప్పుకోవడానికి ఒక్క మంచి పథకం కూడా లేదని దెప్పి పొడిచారు. ఒక్క మెడికల్ కళాశాల కు కూడా అనుమతులు తేలేదన్నారు. ఏడాదిన్నర పాలనలో చంద్రబాబు ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో తెచ్చిన మెడికల్ కళాశాలల వల్ల జగన్ మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందని భావించి ప్రైవేటీకరణకు కట్రలు పన్నాడని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా చంద్రబాబు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కార్యదర్శులు బీటీపీ గోవిందు, భోజరాజు నాయక్, పట్టణ మరియు మండల కన్వీనర్లు మేకల శ్రీనివాసులు, గొల్ల రామాంజినేయులు, గౌని కాంతారెడ్డి, పి. రవీంద్రనాథ్ రెడ్డి, బోయ రామాంజినేయులు, పి.బ్రహ్మానందరెడ్డి తో పాటు మాజీ ఎంపీపీలు రాజగోపాల్ రెడ్డి, నాగరాజురెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, సీనియర్ నాయకులు వరికూటి అంపారెడ్డి , చెన్నకేశవ రెడ్డి, రహంతుల్లా, సింగాడి జగదీష్, రఘురాం తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతలో హెచ్.డి.ఎఫ్.సి గోల్డ్ మేనేజర్, ఉద్యోగి చేతివాటం


- రెండున్నర కేజీ బంగారం మాయం
- - తాకట్టు పెట్టిన బంగారంకు డబ్బు చెల్లించిన .. ఇవ్వడం లేదు
- హెచ్ఎఫ్ సి బ్యాంక్ వద్ద బాధితులు ధర్నా




బ్యాంకు తాళం వేసి బ్యాంకు మేనేజర్ కి మా బంగారం ఇచ్చేంతవరకు వెళ్ళమంటూ బ్యాంకు ముందు ఉన్న బాధితులు



బాధితుడు ఇమ్రాన్ కోవూరు నగర్ అనంతపురం



బాధితుడు బి లోకనాథ్ రెడ్డి 48 తులాలు బంగారం అనంతపురం

అనంతపురము, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని రాంనగర్ 80 ఫీట్ రోడ్లో ఉన్న హెచ్ హెచ్డిఎఫ్సి బ్యాంకులో రెండున్నర కేజీల బంగారం మాయమైందన్న సమాచారం జిల్లాలో సంచలనం సృష్టిస్తుంది. ఇందులో బ్యాంకు ఉద్యోగి, గోల్డ్‌లోన్ మేనేజర్ల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే బ్యాంకులో తాము తాకట్టు పెట్టిన ..బంగారానికి పూర్తి నగదు చెల్లించిన... బంగారు విడుదల చేయకుండా.. రెండు నెలలుగా బ్యాంకు అధికా రులు తిప్పుకుంటున్నారని.. బాధితులు... బుధవారం హెచ్డిఎఫ్సి బ్యాంకు వద్ద ఆందోళన చేశారు.అక్కడికి చేరుకున్న పోలీసులు బాధితులకు సర్ది చెప్పి పంపించారు. బి. యాలేరు గ్రామానికి చెందిన శంకర్ నారాయణ పది తులాల బంగారం, అనంతపురం నగరం కొవ్వూరు నగర్ చెందిన ఇమ్రాన్ నాలుగు తులాల బంగారం, లోక్నాథ్ రెడ్డి 48 తులాల బంగారం తాకట్టు పెట్టారు. వారు మాట్లాడుతూ మా బంగారం మాకు.. ఇవ్వకపోతే బ్యాంకు వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు.

### బంగారంపై విచారణ జరుగుతుంది... పూర్తి విషయాలు త్వరలో వెల్లడిస్తాం

- బ్యాంక్ మేనేజర్ కే. వంశీకృష్ణ



బ్యాంకు మేనేజర్ కే వంశీకృష్ణ

బ్యాంకులో జరిగే అన్ని విషయాలు బయటకు తెలియజేయడానికి నాకు ఎటువంటి అధికారం లేదు. చెప్పలేను. ఎందుకంటే లోపల పెట్టిన దానికంటే వీళ్ళు బయట ఇచ్చిన బంగారం ఎక్కువ ఉంది. వాటి గురించి మాకు సంబంధం లేదు. బయట జరిగిన విషయాలకు మాకు సంబంధం లేదు. లోపల పోయిన బంగారానికి విచారణ జరుగుతుంది. త్వరలో ఇన్వెస్టిగేషన్ పూర్తి అయిన తర్వాత అన్ని విషయాలు చెబుతాం.

# మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలి

- పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇంటి పట్టాలు ఇళ్ల నిర్మాణాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్:** మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యం లో పేదవారికి ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అందజేస్తున్నామని, మహిళా సంక్షేమానికి కృషి చేసింది దివంగత నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి చంద్రబాబు అని పేర్కొన్నారు. 2004-09 మధ్య కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఇళ్ల నిర్మాణాల్లో అక్రమాలు జరిగాయని, ఈ విషయం పై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి కి ఫిర్యాదు చేశామని, జరిగిన అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు ఉంటాయన్నారు. మీ కష్టం, మీరు మోసపోయిన విధానం తనకు తెలుసని తలుపుల మండలంలో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి.. వాటి పైన సైతం విచారణ చేపడతామన్నారు. పేదల సొమ్మును అడ్డదారుల్లో కాజేశారని, ఇళ్ల స్కామ్ లో జరిగిన అవినీతి, అవకతవ కలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పేదల ను మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే తన దృష్టికి తీసుకురావాలని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, హౌసింగ్ డిఇ, ఏఈ, అధికారులు, మున్సి పల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## సబ్సిడీ ఉలవలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్:** ఖరీఫ్ సీజన్లో పంట సాగుకు వర్షాలు పడని కారణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవడానికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో ఉలవలను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. బుధవారం కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల గ్రామంలో కదిరి ఏ డి ఏ సనావుల్లా, కదిరి వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ ల ఆధ్వర్యంలో రైతులకు ఉలవలు పంపిణీ కార్యక్రమం చేపట్టగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరై మహిళ రైతులకు ఉలవలను పంపిణీ చేశారు. పంట సాగు చేయని రైతులు ప్రత్నామ్నాయంగా ఉలవల సాగు చేసుకోవచ్చని ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తున్న ఉలవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ డి ఏ సనావుల్లా మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు 80% సబ్సిడీతో ఉలవలు పంపిణీ చేస్తోందన్నారు. కదిరి నియోజకవర్గానికి 3300 క్వింటాళ్ల ఉలవలు వచ్చాయని, అందులో కదిరి మండలానికి 400 క్వింటాళ్లు కేటాయించి నట్లు పేర్కొన్నారు. ఒక్కో బ్యాగు రూ. 517 రూపాయలు అని 80% సబ్సిడీ 405 రూపాయలు ఫోను, రైతు 112 రూపాయలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ చైర్పర్సన్ దిల్షాదున్నిసా, కౌన్సిలర్ గంగాదేవి, నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు తరలి వెళ్లిన నాయకులు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** నల్లచెరువు మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తన నివాసం నుండి వైయ స్సార్సీపి ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు కదిరి వైయస్సార్సీపి ఇంచార్జ్ మక్బూల్ ఆధ్వర్యంలో జరుగు ప్రజా దర్బార్ ర్యాలీకి భారీ ఎత్తున తరలి వెళ్లారు. మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తన పాలనా కాలంలో కుల మత వర్గాలకు అతీతంగా పేద విద్యార్థులకు వైద్య విద్య ను ఉచితంగా అందించి వారిని ఉన్నత స్థాయిలో నిలిపి వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి బాట లోని నడుస్తూ పేదలకు అండగా వైద్య విద్యను అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించి పాలన అందించాలని, ప్రస్తుత ప్రభుత్వం వైద్య విద్యను అందని ద్రాక్ష పండులా చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ టీసీ లు రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి.సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ శ్రీకంఠ రెడ్డి, సర్పంచులు యూసుఫ్, వైయస్సార్ టి యు గ్రేట్ జూనియర్ కన్వీనర్ ఖాదర్ వలీ, పంచాయతీ రాజ్ కన్వీనర్ అక్బర్, మండల యూత్ కన్వీనర్ మన్సూర్, కార్యదర్శులు సలీం, పతి, నారాయణ స్వామి, మైనారిటీ నాయకులు నజీర్, బావాఖాన్, మహమ్మద్ రఫీ, జిలాన్ భాష, రైతు సంఘం నాయకులు సూర్య నారాయణ రెడ్డి, నాయకులు క్రిష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-నూతన ఇంటి గృహప్రవేశం, భూమి పూజ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు**



**మడకశిర, మేజర్ న్యూస్:** పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణ పరిధిలో ఉన్న చౌటుపల్లి గ్రామంలో బుధవారం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన పార్వతీ అంజనప్ప గృహప్రవేశ కార్యక్రమం అదేవిధంగా అంజనప్ప జయ రామప్ప నూతన ఇంటి భూమి పూజ కార్యక్రమాలకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఎంఏ వై పథకం కింద నూతనంగా నిర్మించిన ఇంటిని రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఒక సెంటు స్థలములో ఇల్లు కట్టుకోవాలని, జనావాసంకు అణువుగా లేని స్థలాన్ని చూపి పేద ప్రజలతో చలగాటలాడడం వంటి నిరంకుశ తత్వ పాలన జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి పేదవారికి సొంత ఇంటి కల నెరవేర్చే విధంగా ప్రభుత్వ ఇల్లు మంజూరు చేయడం చూసి వారు ఓర్వ లేక పోతున్నారన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ గృహం మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒకలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ నరసింహ రాజు, రాష్ట్ర మైనారిటీ డైరెక్టర్ భక్తర్ సాబ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగరాజు కౌన్సిలర్లు, వైస్ చైర్మన్ ప్రభావతి అనుమంతు, ఉమాశంకర్, సావిత్రమ్మ బలరాం, పార్వతమ్మ సుభద్ర నాగేంద్ర శ్రీనివాసులు, సుధాకర్ నాయక్, విక్రం, సీనప్ప ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్ , డీలర్లు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రఘువీరాను కలిసిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి..



**మడకశిర రూరల్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే,తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి,బుధవారం రోజు సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామానికి విచ్చేసి మాజీ మంత్రి సిడబ్ల్యుసి సభ్యులు,నీలకంఠాపురం రఘువీరారెడ్డిని తన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి తన సోదరి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ వివాహ పత్రికను రఘువీరారెడ్డికి అందజేశారు.అనంతరం ఇరువురు స్నేహపూర్వకంగా మాట్లాడుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో తోపుదుర్తి తో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన వైసిపి ఇంచార్జ్ దీపిక



**లేపాక్షి మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన లేపాక్షి మండలం పులమితి సర్పంచ్ అశ్వత్ నారాయణ ను వైసిపి ఇంచార్జ్ దీపిక పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె ఆయన చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి ప్రమాదం ఎలా జరిగిందని ఆరా తీశారు ఆ తర్వాత వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి త్వరలోనే అశ్వత్థ నారాయణ కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ నిసార్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు మల్లన్న, రామంజి, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మీసేవ కేంద్రం ను తాసిల్దార్ దేవేంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దరఖాస్తుదారులు చెల్లించాల్సిన ధరల పట్టిక లేదని గుర్తించారు. సదరు ధరల పట్టిక బోర్డు ను 3 రోజుల్లో ఏర్పాటుచేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## మడకశిర విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ల కమిటీ అధ్యక్షులుగా రంగనాథ్ ఎన్నిక..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో విలేజ్ రెవిన్యూ ఆఫీసర్లకు అధ్యక్షులు, మరియు ఉపాధ్యక్షులుగా నూతన ఎన్నిక కమిటీ నిర్వహించడం జరిగినది.ఈ కమిటీలో ఏకగ్రీవంగా మడకశిర మండలం ఆమిదాల గొంది పంచాయితీ వీఆర్వో,రంగనాథ్ ను అధ్యక్షులు గా మరియు ఉపాధ్యక్షులు గా జూలప్పను కార్యదర్శి గా రాజు సహాయ కార్యదర్శి గా చరణ్ గౌడ్,కోశాధికారి గా యశోదను,ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నరేష్, సహాయ అధికారి మురళి, ఆర్ఐ,సోమశేఖర్ రెడ్డి, మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండలంలోని రెక్క మాను చెక్పోస్ట్ వద్ద తిరుపతికి చెందిన రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులచే నేడు (గురువారం) ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిబిరంలో కీళ్ళు, ఎముకలు, జనరల్, ఈ ఎన్ టి, యూరాలజీ , న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, నెఫ్రాలజీ తదితర వ్యాధులతో బాధపడు తున్న వారికి ఉచితంగా పరీక్షలు చేయడంతో పాటు ఆధ్యాత్మిక పద్ధతి అయిన హెూదా కొట్టు లేకుండా లేజర్ ల్యా పరో స్కోపి ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు వైద్యులు వివరిం చారు. శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డుతో హాజరుకావాలని, అలాగే శిబిరంలో ప్రాంత పరీక్షలు స్కానింగ్ ఉచితంగా మందులు పంపిణీ కూడా చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని వివిధ జబ్బు లతో బాధపడుతున్న వారు శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ 9985236543 నెంబర్ కు సంప్రదించవచ్చు అన్నారు.

## పేదల ఇంటి

# కల సాకారం

**'ఎన్డీఏ ప్రభుత్వమే పేదల నిజమైన మిత్రం"**
**"ధర్మవరం చేనేత రంగానికి 40 కోట్లతో నూతన క్లస్టర్ 22 వేల మందికి ఉపాధి"**
**ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాల ప్రారంభంలో మంత్రి సత్యకుమార్ యాదవ్**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ పేదల గృహ కలలను సాకారం చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి మరో నిదర్శనం అని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం ధర్మవరం పట్టణంలోని సీఎన్‌బీ ఫంక్షన్ హాల్ సమీపంలోని శివాలయం వద్ద ప్రధానమంత్రి ఆవాస్ యోజన (%లాపీహా%) కింద నిర్మించబడుతున్న గృహాలకు భూమి పూజ మరియు నూతనంగా నిర్మించిన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు గృహ పత్రాలను అందజేశారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ం "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఒక పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదు అనే మహత్తర లక్ష్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రారంభమైంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు కోట్ల ఇళ్లను పూర్తి చేశారు. ధర్మవరం పట్టణంలో %లాపీహా (దీజా%) కింద 945 గృహాలకు భూమి పూజ జరగగా, 19 మంది లబ్ధిదారులు ఇప్పటికే తమ ఇళ్లను నిర్మించుకున్నారు. ప్రతి గ్రామంలో, పట్టణంలో పేదలందరికీ గృహాలు కేటాయించడంతోపాటు సంక్షేమ పథకాల ద్వారా నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నాం. "కేంద్ర ప్రభుత్వం ధర్మవరం పట్టణానికి 40 కోట్ల రూపాయలతో చేనేత క్లస్టర్‌ను మంజూరు చేసింది. గతంలో దీనికి తగిన స్థలం లభించక ఆలస్యం అయింది. కానీ పట్టణంలోనే ఈ క్లస్టర్ ఏర్పాటు చేస్తే 22,000 మందికి ఉపాధి కలుగుతుంది. ఇందుకోసం మార్కెట్ యార్డ్ స్థలాన్ని వినియోగించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడుని కోరాం. ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణమ్మ, డి.ఈ వెంకటేశులు, ఏ.ఈ చిరంజీవి, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లి షరీఫ్, పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, పోతుకుంట రాజు, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం యువతకు కొత్తదిశ

**- ఉచిత బ్యాంక్ కోచింగ్ కార్యక్రమం ప్రారంభం.**
**- మంత్రి సత్యకుమార్ యాదవ్**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ధర్మవరం నియోజకవర్గం లోని ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించేలా కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అనుగుణంగా వివిధ శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు.

సెప్టెంబర్ 16వ తేదీన సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ సహకారంతో ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "శిక్షణ అర్హత పరీక్ష" నిర్వహించబడింది. ఈ పరీక్షకు మొత్తం 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో ప్రతిభ ఆధారంగా ఎంపికైన 12 మంది విద్యార్థులు గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌లో ఉచితంగా శిక్షణ పొందే అవకాశం కల్పించబడింది. ఎంపికైన విద్యార్థులను ప్రత్యేక బస్సుల్లో శిక్షణ కోసం పంపించారు. ఈ సందర్భంలో మంత్రి మాట్లాడుతూ ం "ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి ఉద్యోగం పొందే స్థాయికి ఎదగడం మన అందరి బాధ్యత. చదువుతో పాటు ఉద్యోగానికి దారితీసే శిక్షణలు చాలా అవసరం. ఈ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందే విద్యార్థులు భవిష్యత్తులో ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో ఉత్తమ స్థాయిలో నిలవాలని ఆశిస్తున్నాను," అని అన్నారు. అలాగే బ్యాంకింగ్ శిక్షణా కార్యక్రమం నిర్వహణకు సహకరించిన సంస్కృతి సేవా సమితి తరపున రూ. 1,83,600/- (ఒక లక్ష ఎనభై మూడు వేల ఆరు వందల రూపాయల) చెక్కును మంత్రి సత్యకుమార్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

**- మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ (వరదాపురం సూరి) భార్య గోనుగుంట్ల నిర్మలమ్మ ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పట్టణములోని శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ద్వారకనాథ శర్మ వారి పేటన ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. వందల సంఖ్యలో అభిమానులు దేవాలయానికి చేరుకొని దంపతులకు పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాహెబ్బి, నారాయణస్వామి, అప్ప స్వామి, రామ్మూర్తి నాయుడు, గిరి, రాము, నారాయణ స్వామియాదవ్, మల్లికార్జున, పూజారి, మల్లికార్జున, గంధమనేని నారాయణస్వామి, గణేష్, రంగా, నాగరాజు, జయశంకర్, జగదీష్, ఒట్టి కొండరాము, డ్రైవర్ శీన, మల్కాపురం సూరి, సుబ్బారావుపేట గంగాధర్, షేక్మావలి, అనిల్, మల్లేనిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖన పోటీలో రాణించిన రిషి విద్యాలయ పాఠశాల



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని రిషి విద్యాలయ పాఠశాలలో చిత్రలేఖన పోటీ థింక్ గ్యాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దానిలో మంచి ప్రతిభ కనబరచడం జరిగిందని డీన్ భాస్కర్, ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి థింక్ గ్యాస్ అసిస్టెంట్ మేనేజర్ రామ్ కిరణ్ విచ్చేసి, విజేతలకు బహుమతులు అందజేశారని తెలిపారు. ఉపాధ్యాయులకు నిర్వహించిన పోటీలో వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి, టీచర్లు ఉమాదేవి, రాధా, జోమిష, కుమారి బహుమతులు పొందడం జరిగిందన్నారు. ప్రాథమిక విభాగంలో నాలుగవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ప్రథమ బహుమతి, సావిత్రి ద్వితీయ బహుమతి, నితిన్, విజయ్ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు అని తెలిపారు. ఉన్నత విభాగంలో ప్రథమ బహుమతిని తీక్షన్, ద్వితీయ బహుమతిని తేజ ప్రకాష్ గెలుపొందారని తెలిపారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిబింబిస్తూ పర్యావరణం ప్రకృతి సౌందర్యం స్వచ్ఛమైన జీవన విధానం గురించి విద్యార్థులు వేసిన చిత్రలేఖనములు చూపించి, దాని ప్రాముఖ్యతను చెప్పి వారిని అభినందించారు. ఈ పోటీలు ద్వారా సృజనాత్మకత పాటు పర్యావరణ పరిరక్షణ పరిరక్షణ పై అవగాహన పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రవీంద్ర, ఏవో రంగారెడ్డి పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో కొడవండ్లపల్లి విద్యార్థిని ప్రతిభ

**- రాష్ట్ర స్థాయి ఈ పోటీలకు ఎంపిక**



ముదిగుబ్బ మేజర్ న్యూస్: ముదిగుబ్బ మండలం కొడవండ్లపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని అనన్య స్కూల్ గేమ్ ఫెడరేషన్ లో అత్యంత ప్రతిభను చాటుకొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అనంతపురం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలందు కొడవండ్లపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 9 వ తరగతి చదివే అనన్య అండర్ 14 ఖో ఖో నందు అత్యంత ప్రతిభ కనబరిచారు. దీంతో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఏమి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రాశినేని రామానాయుడు, వ్యాయమ ఉపాధ్యాయులు శాంతలింగం మరియు ఉపాధ్యాయ బృందం క్రీడాకారిణిని అభినందించారు. పల్నాడు లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి విజయం సాధించాలని కోరారు.

## కర్ణాటక మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు..

**ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక మద్యము కానీ నాటు సారా గాని బెల్ట్ షాపులు గాని అక్రమంగా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం ఎక్సైజ్ స్టేషన్ అకస్మికగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా పతి షాపులో స్కాన్ చేసి అమ్మకాలు జరిగే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా తరచుగా బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిడెంట్ శ్రీరామ్ , ఎక్సైజ్ సీఐ చంద్రమని , ఎస్సై నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ ను బుధవారండిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ నాగ మద్దయ్య, అనంతపురం అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిండెంట్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం శ్రీరామ్ ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా స్టేషన్లో ఎక్సైజ్ నేరముల గురించి మరియు స్టేషన్ యొక్క రికార్డులను పరిశీలించారు. మద్యం షాపు లలో మద్యం అమ్మకాలు ప్రతి ఒక్క బాటిల్ సురక్ష ఆప్ ద్వారా అమ్మకాలు జరగాలని, అదేవిధంగా ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మకాలు జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వి. శివప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి డ్వాక్రా సంఘాల సభ్యులు, మహిళలు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని డ్వాక్రా సంఘాల సభ్యులు మహిళలు కొత్తపేట, శాంతినగర్ కు చెందిన నూరు కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ధర్మవరం పట్టణానికి చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులు, మహిళలు, 36వ వార్డు కొత్తపేట, శాంతినగర్ కు చెందిన పలువురు జనసేన పార్టీలోకి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు చేరడం జరిగిందన్నారు. చేరిన వారి పేర్లు నాగమణి, సరోజ, కళ్యాణి, బిబి, గౌసియా, రంగమ్మ, హసీనా, సిప్పి, షాహినా, పర్వీన్ తాజ్, గుండా లక్ష్మీదేవి, బి లక్ష్మీదేవి, ముక్తాపురం శివమ్మ, ఆర్పీలు లీలావతి, లక్ష్మీ, తులసి, ప్రభ, లక్ష్మి నాగేశ్వరి, కైవల్య, ఆశాలత, ప్రమీల, గీత, విజయవాణి, కొత్తపేటకు చెందిన పలువురు పామిశెట్టి లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, తారక్, సుభహాన్ నాగభూషణం, పాండురంగ, పెద్దకోట్ల రవి శ్రీనివాసులు, నరేష్, జయప్రకాష్, మంజునాథ్ తదితరులు పార్టీలో చేరడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కట్టుబడి ఉందని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యకర్తల కోసం నేను నిరంతరం అందుబాటులో ఉంటానని వారికి ఏ ఆపద వచ్చినా ఏ సమస్య ఎదురైనా ముందుండి పరిష్కరించడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని అది ప్రజల ఆశలకు, ఆశయాలకు ప్రతీక అని తెలియజేశారు. పార్టీలో చేరిన కొత్త సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న
# సమన్వయకర్త ఈరలక్కప్ప



**మడకశిర, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్థానిక పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద బుధవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరాల కప్ప, నియోజకవర్గ పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, మాజీ మంత్రి నరసే గౌడ్, రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర వక్కలిగా అనుబంధం వి భాగాల అధ్యక్షులు రంగే గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి,జిల్లా ప్రధాన కార్యదర్శి.శివకుమార్ , జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి,జడ్పీటీసీ అనంతరాజు అదేవిధంగా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు,జిల్లా అనుబంధ కమిటీ సభ్యులు, మండల కన్వీనర్ రామిరెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి,అనుబంధ కమిటీ సభ్యులు, మండల అనుబంధ కమిటీ సభ్యులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు, పట్టణ కన్వీనర్, పట్టణ కమిటీ సభ్యులు, సోషల్ మీడియా కన్వీనర్లు, పంచాయతీ అధ్యక్షులు, పంచాయతీ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చుతాం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- కొత్తగా 2,357 ఇళ్లకు భూమి పూజ
- ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షల ఆర్థిక సాయం
- సొంత స్థలం ఉన్నవారు ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోండి మంత్రి సవితమ్మ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాజకీయాలకతీతంగా, కక్షసాధింపులకు తావులేకుండా పేదల సొంతింటి కల నెరవే ర్చడమే తమ బాధ్యతని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. పెనుకొండ పట్టణంలో 1500 ఇళ్ల కొత్త ఇళు నిర్మించను న్నామని, ఇందులో భాగంగా బుధవారం 90 ఇళ్లకు భూమి పూజ చేసినట్లు వెల్లడించారు. పెనుకొండ మున్సి పాలిటీ పరిధిలో అర్బన్ కాలనీ కుమ్మరి ఆనందమ్మ నూతన ఇంటి నిర్మాణానికి మంత్రి సవిత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా మరో హామీని కూటమి నెరవేర్చుతోందన్నారు. అందరికీ అవాసం పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంత ఇళ్లు లేని పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామ ని ఎకల్లో హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆ హామీని నిలబెట్టు కుంటూ పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్నామన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా బుధవారం ఒకేసారి 3,00,192 గృహ ప్రవేశాలు చేయిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాని దేనన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బీఎల్సీ పథకంలో 28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ పథకం కింద మరో 6,866 ఇళ్లను పూర్తి చేశామన్నారు. పేద లకు గూడు కల్పించ డమే కూటమి ప్రభు త్వ ప్రథమ ప్రాధాన్యత అని మంత్రి సవిత తెలిపారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో ఎనిమిది లక్షల ఇళ్లు నిర్మించిం దన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే మూడు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు.పేదల సొంతంటి కల చిదిమేసిన జగన్ జగన్ ప్రభుత్వం పేదల సొంతింటి కలల్ని కూల్చేసిందని మంత్రి సవిత విమర్శించారు. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం మంజూరు చేసిన 4.73 లక్షల ఇళ్లను తరవాత వచ్చిన జగన్ రద్దు చేశాడ న్నారు. జగన్ ప్రభు త్వం ప్రారంభించి మధ్యలో వదిలేసిన ఇళ్లను తమ ప్రభుత్వం కక్షసాధింపు లకు తావులేకుండా పేదల సొంతంటి కల నెరవేర్చుతామన్నారు. తమకు పేదల సంక్షేమమే ముఖ్య మని, జగన్ మాదిరిగా పథకాలను మధ్యలో వదిలేసి ప్రసక్తేలేదని అన్నారు. ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోండి...ప్రస్తుతం పూర్తి చేసిన ఈ ఇళ్లనే కాకుండా త్వరలో మరిన్ని ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదా రులకు అందించేలా చర్యలు తీసుకుంటు న్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 8,086 ఇళ్లలో సామూహిక గృహ ప్రవేశాలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. పెనుకొండలో 147 ఇళ్లు పూర్తయ్యాయ న్నారు. త్వరలో మరో 3,947 ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. సొంత స్థలం ఉన్న ఇంటి నిర్మాణం కోసం ఈ నెల 30లోగా దరఖాస్తులు చేసుకో వాలని మంత్రి తెలిపారు.కొత్తగా 2,357 ఇళ్లకు భూమి పూజ ఇళ్ల స్థలాలు లేని పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. కొత్తగా 2,357 ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశామన్నారు.పెనుకొండ పట్టణంలో మొదటి విడతగా 1500 ఇళ్ల కొత్త నిర్మాణాలు చేపట్టామని, అందులో 90 ఇళ్లకు భూమి పూజ చేశామని తెలిపారు. రూ.2.50 లక్షలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ గారు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పేలుళ్లను ఖండిస్తూ హిందూపురంలో శాంతి ర్యాలీ

### టిడిపి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు, యువత

**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో ఢిల్లీ నగరంలో చోటుచేసుకున్న ఉగ్రవాద బాంబు పేలుళ్ళకు నిరసనగా బుధవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీకి విద్యార్థులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చిన్న మార్కెట్ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగి, దేశంలో శాంతి, భద్రతలు నెలకొనాలని నినాదాలు చేస్తూ సాగింది.మార్కెట్ ప్రాంతంలోని వ్యాపారులు, స్థానిక ప్రజలు కూడా ఈ ర్యాలీని వీక్షించి మద్దతు తెలిపారు. విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని ఉగ్రవాదాన్ని ఖండిస్తూ "భారత్ ఏకతా జిందాబాద్", "ఉగ్రవాదం మానవత్వానికి శత్రువు" వంటి నినాదాలు చేశారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద పాల్గొన్న వారు మానవహారం ఏర్పరిచి దేశ వ్యాప్తంగా శాంతి, సమగ్రతకు పునరంకితం అవుతామని ప్రకటించారు.హిందూపురం టిడిపి పొలిటికల్




కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఢిల్లీలో చోటుచేసుకున్న పేలుళ్లలో 12 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం గుండెను కలిచివేసిందని తెలిపారు. ఇటువంటి క్రూరమైన చర్యలు దేశంలో పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై తక్షణ చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రతి భారతీయుడు ఇలాంటి ఘటనలపై ఏకతాటిపై రావాలని, దేశ భద్రతకు అందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర, జిల్లా స్థాయి టిడిపి నాయకులు, పలు కళాశాలల విద్యార్థి ప్రతినిధులు, యువజన సంఘాల కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రాణాలు కోల్పోయిన బాధితులకు నివాళులు అర్పించారు.

## పట్టుగూళ్ల మార్కెట్ వెలవెల



**హిందూపురం మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా హిందూపురం లోని పట్టుగూళ్ళ రైతులకు ఇన్సెంటివ్,రాయితీలు ఇవ్వడం లేదని హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్లో చరిత్రలో ఎన్నడు లేని విధంగా రైతులు పట్టుగూళ్లను తేవడం మానేశారు. రాష్ట్రంలోనే పట్టుగూళ్ల క్రయ విక్రయాల్లోమొదటి స్థానంలో ఉన్న హిందూపురం మార్కెట్లో పట్టుగూళ్ళు విక్రయాలకు ఒక్క రైతు రాకపోవడంతో మార్కెట్ వేలవేల పోయింది. పట్టుగూళ్ల మార్కెట్ రాష్ట్రంలో అతి పెద్దది. రైతులుపట్టుగూళ్ల విక్రయాలకు పలు జిల్లాల నుంచి హిందూపూర్ మార్కెట్ కు వచ్చి వీటిని విక్రయిస్తారు ఇక్కడ మంచి ధర ఉండటంతో రైతులు ఆసక్తి చూపుతారు. అయితే గతంలో పట్టు రైతులకు ఇక్కడ విక్రయించిన పట్టుగూళ్లకు ఇన్సెంటివ్,రాయితీలు ప్రభుత్వ పరంగా ఇచ్చేవారు ఇటీవల రాయితీలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వానికి మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో ఆవేదన చెందిన రైతులు పండించిన పట్టుగూళ్ళను విక్రయించేందుకు ఒకటి కూడా తీసుకురాలేదు. దీంతో మార్కెట్ వేలవేల పోయిందిహిందూపురం పట్టుగూళ్ల రాక పోవడంతో చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం.

## సోలార్ దొంగల ముఠాను అరెస్టు చేసిన పోలీసులు

❖1992 కిలోల కాపర్ వైర్ చోరీ ❖కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో సోలార్ కంపెనీ నందు గత ఆరు సంవత్సరాలుగా కాపర్ వైర్ చోరీ చేస్తున్న ముద్దాయిలను బుధవారం అరెస్టు చేసినట్లు కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి తెలిపారు. ముద్దాయిలను పెడపల్లి కొత్తపల్లి సమీపంలో అరెస్టు చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన వారిలో పటాన్ బావ ఫ్రక్రుద్దీన్, షేక్ పెద్ద ముబారక్, షేక్ అలీ, చిన్న ముబారక్లు ఉన్నారనీ, బాలు ఆవుల రవి అనారోగ్యంతో ఉన్నారని వీరిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. ముద్దాయిలు గత ఆరు నెలల నుంచి దాదాపు 33 లక్షల విలువ చేసి 1992 కిలోల కాపర్ వైర్ ను చోరీ చేసినట్లు తెలిపారు. ముద్దాయి ల్లో డ్రగ్స్, చోరీ ల కేసుల్లో ఉన్నారని తెలిపారు. జల్సాలకు అలవాటు చోరీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కంపెనీ యజమానుల ఫిర్యాదు మేరకు ప్రజల సహకారంతో నిందితులను అరెస్టు చేయడం జరిగింద న్నారు. ముద్దాయిలు దొంగలించిన కాపర్ వైరు గాండ్లపెంట, సోమందేపల్లి తదితర ప్రాంతాల్లో విక్రయించినట్లు ముద్దాయిలు పేర్కొన్నారని డిఎస్పి తెలిపారు. నిందితులను అరెస్టు చేయడం పట్ల జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కదిరి రూరల్ సిఐ నాగేంద్ర, ఎస్ఐ వలీబాషా, ఏఎస్ఐ కిషోర్ కుమార్ రెడ్డి, సిబ్బంది నారాయణస్వామి, నాగరాజు, విమలకుమార్ తదితరులు ఉన్నారు.

## హలుకూరు హాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్
# పాలశీతల కేంద్రం వద్ద ధర్నా

### రంగంలోకి పోలీసులు




**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 12:** మండల పరిధిలోని హలుకూరు గ్రామంలో ఉన్న హట్సన్ ఆ గ్రూప్ ప్రోడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పాలసీతల కేంద్రం నందు బాధిత బొలెరో పాల వాహన నిర్వాహకులు ఉన్నపలంగా విధుల్లోకి రావద్దంటూ హుకుం జారీ చేశారని, అప్పుచేసి 11 లక్షల వరకు వాహనం మీద అప్పు పాలయామని ఆ అప్పులు తీర్చాలంటే మా బొలెరో వాహనాలను కంపెనీ వాళ్లు పాల బండ్లుగా తీసుకొని మాకు న్యాయం చేయాలంటూ పాలసీ తల కేంద్రం ముందు పాల బండ్లను అడ్డంపెట్టి ధర్నా కార్యక్రమం చేపట్టారు. అంతలోనే పాలసీతల కేంద్ర నిర్వాహకులు 100 కాల్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి స్థానిక ఎస్సై ఇషాక్ బాషా తన సిబ్బందితో చేరుకొని పరిశీలించారు. అనంతరం ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవలసిందిగా సూచించే అక్కడి నుంచి వాళ్లను విరమింప చేశారు. అనంతరం బాధిత గురుపాద, సురేష్ లు మాకు కంపెనీలో వాహనాలను వినియోగ కార్యక్రమంలో పాయింట్లు ఎక్కువ చేసి, పాల క్యాన్లు పరిమితికి మించి లోడు వేయాలని బిల్లులు చెల్లించకుండా మేము చెప్పినట్లు వింటేనే మా పనుల పెట్టుకుంటాం లేకపోతే మీ ఇష్టం అంటూ హుకుం జారీ చేసి నాకు ఇబ్బంది కలుగజేస్తున్నారని, మీరు ఎన్ని చెప్పిన అన్ని కిలోమీటర్లు మేము తిరుగుతాము కానీ మాకు ఇప్పుడుస్తున్న 11 రూపాయలు తో కలిపి ఇంకో రూపాయి ఎక్కువ చేయాలని అడగడంతో మా బండ్లను రావద్దు అంటూ మాపై లేనిపోని ఆరోపణలు చేసి పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కంపెనీవారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోలనని స్థానిక హలుకూరు గ్రామస్తులు ఎక్కువమంది హాజరు కావడంతో ఆ ఘటన స్థలంలో చర్చించుకున్నారు.



# మొదలైన సత్య సాయి జయంతి సందడి

**18 నుండి అంగరంగ వైభవంగా వేడుకలు**

**రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఉపరాష్ట్రపతి ముఖ్య మంత్రులు రాక**





శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత శత జయంతి వేడుకలను తిలకించడానికి భక్తులు వివిధ దేశాల నుండి ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి రావడంతో ప్రశాంతి నిలయంలో భక్తులతో సందడి మొదలైంది. శత జయంతి వేడుకలు ఈనెల18 నుండి ప్రారంభమవుతుండగా ఐదు రోజులు ముందే ప్రశాంతి నిలయంలో భక్తుల సందడి పెరిగింది. గురువారం అన్నదాన కార్యక్రమాన్ని, నారాయణ సేవను ప్రారంభించడానికి ఒకరోజు ముందే బుధవారం భారీ ఎత్తున షెడ్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే వంట సరుకులుసైతం ప్రశాంతి నిలయం చేర్చారు. రోజు లక్ష మంది వరకు భక్తులు జయంతి వేడుకల్లో పాల్గొంటారని అంచనాలతో భక్తులందరికీ నారాయణ సేవా అందించడానికి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముఖ్య ప్రాంతంలో కాకుండా మూడు ప్రాంతాల్లో నారాయణ సేవకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేపట్టారు. నారాయణ సేవలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి సౌకర్యం ఉండకూడదన్న ముందస్తు ఆలోచనతో సత్య సాయి ట్రస్ట్ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ రత్నాకర్ అన్నదాన కార్యక్రమాన్ని గురువారం లాంచనంగా ప్రారంభించనున్నారు. 24 వ తేదీ వరకు నారాయణ సేవ కొనసాగించేందుకు అన్ని ఏర్పాటు చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలు సేవలు చేయడానికి సేవా సంస్థల సభ్యులు ఎంతో ఉత్సాహంగా సేవలో పాల్గొన్నారు.

**నారాయణ సేవ ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నారంటే...**

పుట్టపర్తి లోని పలు ప్రాంతాలలో భక్తుల సందడిని దృష్టిలో ఉంచుకొని దాదాపు 12 ప్రాంతాలలో నారాయణ సేవను కొనసాగించేందుకు ట్రస్టు సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రశాంత్ నిలయంలో 2 చోట్ల, వెస్ట్ గేట్ (పడమర) వద్ద 6 ప్రాంతాలలో సందీప్ విల్లాలో 2 చోట్ల, గణేష్ కూడలిలో 2 చోట్ల ఏర్పాటు చేశారు.

18 నుండి శత జయంతి వేడుకలు...

.18 న శ్రీ సత్యసాయి రథోత్సవాన్ని లక్షలాదిమంది బాబా భక్తుల సమక్షంలో నిర్వహిస్తారు. 19వ తేదీ శ్రీ సత్యసాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం, నిర్వహిస్తారు .20 ,21న శ్రీ సత్యసాయి అంతర్జాతీయ శాంతి సమ్మేళనాలు జరగనున్నాయి ,22న శ్రీ సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ స్నాతకోత్సవం, 23న శ్రీ సత్యసాయి 100వ జయంతి వేడుకలను నిర్వహిస్తారు.

**రాష్ట్రపతి ప్రధానమంత్రి ఉపరాష్ట్రపతి,పలువురు ముఖ్యమంత్రులు రాక....**

ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు దాదాపు పది రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు మంత్రులు రానున్నారు. వీవీఐపీలు, వీఐపీలు రానుండడంతో. వీరి కోసం ప్రశాంతి నిలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈనెల 19న జరిగే శ్రీ సత్యసాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నట్లు అధికార వర్గాల సమాచారం. 22వ తేదీన జరిగే శ్రీ సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ పాల్గొంటారు. 23న జరిగే శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్నారు.

**విద్యుత్ కాంతులలో ప్రశాంతి నిలయం...**

శ్రీ సత్య సాయి శతజయంతి వేడుకలకు ప్రశాంతి నిలయంలో ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ చేశారు. దీంతో విద్యుత్ కాంతులతో ప్రశాంత నిలయం తేజోవంతంగా వెలుగుతోంది. సైకులను సభ మంటపం. భవనాలు భవనాలు స్వాగత తోరణాలు ప్రధాన రోడ్లు విద్యాసంస్థ భవనాలకు విద్యుత్ దీపాలంకరణ చేశారు. ప్రశాంతి నిలయం నుండి రైల్వే స్టేషన్ వరకు రోడ్ వెంబడి విద్యుత్ దీపాలంకరణ చేపట్టారు. ఇవి కాకుండా చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో విద్యుత్ దీపాలంకరణ చేశారు. అక్కడ జాయ్ లూకాస్ సహకారంతో రూ. 1.20 కోట్లతో ప్రత్యేక అంగులతో పార్కును ఏర్పాటు చేశారు.

# అమానుష ఘటన!!

**10 ఏళ్ల మాటలేని బాలుడిపై మద్యం**

**మత్తులో ముగ్గురు యువకుల లైంగిక దాడి!!**

**గాయాలతో ఆసుపత్రిలో చికిత్సలో బాలుడు ఆరోగ్య పరిస్థితి విషమం!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం,రాప్తాడు మండలంలోని ప్రసన్నాయపల్లె పంచాయతీ పరిధిలోని చిన్మయనగర్ గ్రామంలో మానవత్వాన్ని తలదన్నే ఘోర ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో ముగ్గురు యువకులు ఓ 10 ఏళ్ల మాటలేని బాలుడిపై లైంగిక దాడి చేసిన ఘటన స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది.వివరాల ప్రకారం, గంగమ్మ గుడి సమీపంలోని వీధిలో ఆడుకుంటున్న ఆ బాలుడిని ముగ్గురు యువకులు గుడి వెనుక ఉన్న ఒంటరి ప్రదేశానికి తీసుకెళ్లి అమానుషంగా దాడి చేశారు. ఆ దారుణం తర్వాత బాలుడు తీవ్ర గాయాలతో కుప్పకూలిపోగా, స్థానికులు గమనించి సమీప ఆసుపత్రికి తరలించారు.బాలుడి పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం నుండి బెంగళూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు బాలుడి ఆరోగ్యం ఆందోళనకరంగా ఉందని తెలిపారు.స్థానికుల సమాచారం ప్రకారం ఈ ఘటన రెండు రోజుల క్రితమే జరిగినా, కొంతమంది పెద్దలు దానిని గోప్యంగా ఉంచారు. కానీ బాలుడి పరిస్థితి క్షీణించడంతో విషయం వెలుగులోకి వచ్చింది.పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. నిందితుల కోసం దర్యాప్తు కొనసాగుతోంది. **ప్రజా స్పందన,భయాందోళనలు, ఆగ్రహం**

ఈ ఘటనతో చిన్మయనగర్ పరిసర ప్రాంతాల్లో భయం, ఆవేదన, ఆగ్రహం నెలకొంది."ఇది మానవత్వానికి మచ్చ", "ఇలాంటి పనులు చేసే వారికి కఠిన శిక్ష తప్పదు" అంటూ ప్రజలు మండిపడుతున్నారు.బాలుడి కుటుంబానికి మానసిక సహాయం, న్యాయం దక్కేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**సమాజం ఎటు పోతుంది?**

ఇలాంటి ఘటనలు కేవలం పోలీస్ కేసులు కాదు, సమాజం విలువల క్షీణతకు ప్రతిబింబాలు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు,యువతలో పెరుగుతున్న మద్యం, వ్యసనాల ప్రభావం, అసహనం, నిర్లక్ష్యం వంటి అంశాలపై లోతుగా ఆలోచించాల్సిన సమయం ఇది.యువతకు మార్పు సూచనలు కౌన్సిలింగ్ దృక్పథం.మద్యం, మనిషిని మృగంగా మారుస్తుంది. మత్తు క్షణాల సుఖం జీవితాంతం చీకటిని తెస్తుంది.సమాజం అంటే కుటుంబాల సమూహం. ప్రతి యువకుడు తన ప్రవర్తనతో కుటుంబ గౌరవాన్ని నిలబెట్టాలి.భావోద్వేగ నియంత్రణ, మానసిక సమతుల్యం లేకుండా తీసుకునే నిర్ణయాలు జీవితాన్ని నాశనం చేస్తాయి. .స్కూల్, కాలేజీల్లో కౌన్సిలింగ్ క్లబ్‌లు, వ్యసన నివారణ శిక్షణలు ఏర్పాటు చేయడం అత్యవసరం.పోలీసులు, సైకాలజిస్టులు కలసి గ్రామ స్థాయిలో యువత చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి.ఒక చిన్నారి బాధ సమాజం మానసిక ఆరోగ్యం ఎంత దిగజారిందో చెబుతోంది.ఇలాంటి సంఘటనలపై కఠిన చట్టపరమైన చర్యలు మాత్రమే కాదు, మానసిక మార్పు, నైతిక పునరుద్ధరణ అవసరం.ప్రతి తల్లిదండ్రి, ప్రతి గురువు, ప్రతి యువకుడు చేయాల్సిన సమయం ఇది."మానవత్వమే మతం, కరుణే శక్తి"ఈ విలువలను తిరిగి నేర్చుకోవాలి.

# కుష్టు వ్యాధి నిర్ధారణ కోసం ఈ నెల 17 నుండి 30 వరకు ఇంటింటి సర్వే

**డి యం ఎచ్ ఓ డా.ఈ బి దేవి**



**అనంతపురం, మేజర్ న్యూస్,** జిల్లాలో కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించి. కుష్ఠు వ్యాధి సోకినా ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నది అని అందులో భాగంగా జిల్లాలో ఈ నెల 17 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వైద్య సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి కుష్టు వ్యాధి సోకిన వారిని గుర్తించడం జరుగుతుందని అలాగే ప్రజలకు అవగాహన కల్పించడం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఈ బి దేవి తన ఛాంబర్లో పై కార్యక్రమం కు సంబంధించిన బ్యానర్సను మరియు కరపత్రాలను ప్రోగ్రామ్ అధికారులు మరియు విన్నర్ వీల్స్ ,వారితో కలిపి విడుదల చేయడం జరిగింది.ఇదే కార్యక్రమంలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం పై ప్రోగ్రాము అధికారులు అందరికి తగు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు మరియు టీ బి ,ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా బి జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో 14 రోజులు పాటు జరిగే కార్యక్రమం లో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలని.జయలక్ష్మి అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని సిబ్బందిని ఆమె కోరారు ఈ కార్యక్రమం లో డా॥శ్రీనివాస్ రెడ్డి , నారాయణ స్వామి. గంగాధర్ రెడ్డి, విష్ణు మూర్తి, డెమో నాగరజు, త్యాగరాజు. గంగాధర్. విన్నర్ వీల్ పెసిడెంట్ జయంతి,శ్రీవల్లి, పద్మ, . దేవప్రసాద్ . నాగన్న,, రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# కొబ్బరికాయలు కొడితే కళాశాలల నిర్మాణాలు పూర్తవుతాయా..?

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబిత**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: – కొబ్బరికాయలు కొట్టి వదులు వేస్తే కళాశాలలో నిర్మాణాలు పూర్తి అవుతాయా అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ పాలనలో మెడికల్ కళాశాలలకు భూమి పూజల పేరుతో కొబ్బరికాయలు కొట్టి, పునాదులు వేసి నిలిపివేశారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పిపిపి ద్వారా పది మెడికల్ కళాశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. పుట్టపర్తి మండల పరిధిలోని పెదపల్లి గ్రామంలో గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డితన 5 సంవత్సరాల పాలనలో ప్రజలకు కల్తీ మద్యం అందజేసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. పెడపల్లి గ్రామంలో లక్ష్మీ నాయక్ – లక్ష్మమ్మల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యంతో ప్రజల జీవితాలతో చలగాట మాడారని, ఈయన ప్రజల గురించి ఆలోచించేదని ఎద్దేవా చేశారు.ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెస్ ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి ఇంటికి ఒకరిని పారిశ్రామికవేత్తలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2014 నుండి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన గృహాలకు జగన్ ప్రభుత్వంలో బిల్లులు మంజూరు చేయకుండా లబ్ధిదారులను ఇబ్బంది పెట్టారన్నారు. అలా ఇబ్బందులు ఎదుర్కొన్న లబ్ధిదారులకు తమ ప్రభుత్వం బీసీ,ఎస్సీలకు 50 వేల రూపాయలు, ఎస్టీలకు 75 వేల రూపాయలు అదనంగా చెల్లించి గృహాలను పూర్తి చేసేందుకు సహకరిస్తుందన్నారు. రాయలసీమ జిల్లాలకు సాగునీరు, తాగునీరు అందించిన మహానీయుడు చంద్రబాబునాయుడు అని ఆయన హయాంలో ప్రభుత్వం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత తో పాటు కలెక్టర్ శ్యాం ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు లబ్ధిదారులకు తాళాలు అందజేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రభుత్వం విరమించుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పిపి పేరుతో 10మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ధర్మవరం పట్టణంలో నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందల కొద్ది పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తిచేసి ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని తెలిపారు. వైద్య విద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం తగదు అని హితవు పలికారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి అడుగులు వేసింది అని జగన్ హయాంలోనే ఏడు కాలేజీల నిర్మాణం పూర్తి కావడం జరిగిందని, ఐదు కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయని మరో 10 కాలేజీల నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని వారు గుర్తు చేశారు. రాష్ట్రానికి చాలా అన్యాయం చేయడమే కాకుండా వైద్య విద్య అభ్యసించాలన్న పేద విద్యార్థుల ఆశపై ప్రభుత్వం నీళ్లు కార్చిందని తెలిపారు. 50 ఎకరాలకు పైగా విస్తీర్ణములో ఒక్కో మెడికల్ కాలేజీ ఉండగా ఎకరా నూరు రూపాయలకే వాటిని




ప్రైవేట్ ధారాతత్వం ఈ ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఉచిత వైద్య సేవలు దూరమై పేద రోగులు, మెడికల్ సీట్లు కోల్పోయి విద్యార్థులు నష్టపోతున్నారని వారు మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ.8,480 కోట్లు అంచనా వేసి మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలుపెట్టడం జరిగిందన్నారు. కొత్త మెడికల్ కాలేజీల కోసం ఏటా 1000 కోట్లు చొప్పున 5 ఏళ్ల వ్యయం చేస్తే చాలు కానీ ప్రభుత్వం ఆ దిశలో ఆలోచన చేయకుండా పేరుతో ప్రైవేటీకరణ పై ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం తగదు అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో వందలాదిమంది వైఎస్ఆర్సిపి నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్లు, వివిధ అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉద్యమించండి

**-హాస్టల్లో కనీస వసతులు లేక విద్యార్థులు అల్లాడుతుంటే.. పట్టించుకోరా?**
**- మెడికల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం అమ్ముకోవడం సిగ్గుచేటు**
**- ఏఐఎస్ఎఫ్ బస్సు యాత్ర ముగింపు సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి.... ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. విద్యారంగ పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా బస్సుజాత నిర్వహించి ముగింపు సభ బుధవారం అనంతపురం నగరంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుల్లాయిస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని ఎన్నికలకు ముందు యువగలం పాదయాత్ర పేరుతో నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఊరూరా తిరిగి విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటు చేసి అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నియంత పోకడలతో కనీసం విద్యార్థులతో చర్చలు జరుపుకుంటా ఉద్యమాన్ని నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వంపై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ హాస్టల్లో పౌష్టికాహార లోపంతో కనీసం తాగునీరు వసతి సౌకర్యం లేక, విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. ధరలు మండిపోతున్న విద్యార్థులకు ఇచ్చే స్కాలర్ షిప్ లు పెంచకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చాలా హాస్టల్లో దోమలతో సంగీతం పందులతో సహవాసం చేస్తున్న విద్యార్థులను పట్టించుకోవడం లేదన్నారు. ఎన్డీఏ పాలనలో విద్యా ప్రవేట్టీకరణ జరుగుతుంటే అందుకు రెండువంతలుగా రాష్ట్రంలో 4వేల పాఠశాలను మూతపడ్డాయని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయాలలో రూపురేఖలు మార్చుతామని చెప్పిన నారా లోకేష్ కనీసం కాకినాడ అనంతపురం లాంటి జె ఎన్ టి యు కళాశాలలో అడ్మిషన్లు లేవంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసి 10 లక్షల మంది యువకులు రోడ్లపై తిరుగుతుంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కడ చూపించారన్నారని నిలదీశారు. నిరుద్యోగులకు నెలనెలా రూ. 3వేల బృతి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ మాట మరిచిపోయిందన్నారు. అనంతపురం లాంటి కరువు జిల్లాలో హంద్రీనీవా సుజల స్రవంతిని ఊరు రా తీసుకెళ్లి చెరువుల నింపి పంటలు పండించుకోవడానికి రైతులకు అవకాశం కల్పిస్తే తమ పిల్లల చదువులు బాగు చేసుకుంటారని చెప్పారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బిందెల నాసర్ జి మాట్లాడుతూమంత్రి నారా లోకేష్ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి అమ్మడానికి మీ అబ్బ సొత్తుకాదు అంటూ ప్రశ్నించారు. కార్మిక , శ్రామిక వర్గ కుటుంబాల విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ఉద్దేశంతోనే మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. విజన్ ఉంది 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మబలికిన తండ్రి కొడుకులు గూగుల్ డేటా సెంటర్, అమరావతి, పోలవరం చుట్టూ తిరుగుతున్నారని మండిపడ్డారు. ఈ సభలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ,కార్యదర్శులు వలరాజులు మాట్లాడారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్,సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు సి. మల్లికార్జున, జె. రాజారెడ్డిలు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ చలపతి, మస్తాన్, ఫణీంద్ర, నాగభూషణం, సాయి, సాబీర్, రవికుమార్ పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రానాయక్ ఆద్వర్యంలో పాడిన విప్లవ గేయాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.

# రబి సీజన్ పొలం పిలుస్తోందిరా.. కార్యక్రమం పునః ప్రారంభం..

**మడకశిర రూరల్ న్యూస్:**పొలం పిలుస్తుందిరా కార్యక్రమం రబి సీజన్ కోసం పునః ప్రారంభం కావడంతో సత్యసాయి జిల్లా మడకశిర మండలం బుల్లసముద్రం, కంటిపురం,గ్రామాలలో పొలం పిలుస్తుంది రా కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులకు రబి పంటల సాగు పద్ధతులు అవసరమైన సలహాలు పథకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి తిమ్మప్ప, మాట్లాడుతూ.. రబి సీజన్లో వేరుశనగ సాగు చేసుకోవడానికి డిసెంబర్15వరకు అనుకూల సమయమని మరియు ఒక ఎకరాకు75 కేజీల విత్తనం ఉపయోగించి విత్తనం వేసేటప్పుడు ఒక కేజీ విత్తనానికి మూడు గ్రాముల



మాంకోజెబ్, మరియు రెండు మిల్లీ లీటర్ల కాన్ఫిడర్,లు కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి.అలాగే విత్తనం వేసే సమయంలో15 కేజీల యూరియా,100 కేజీల సింగిల్ సూపర్ ఫాస్పేట్,15 కేజీల పొటాషియం,ను దుక్కిలో లేదా విత్తనం వేసే సమయంలో కానీ వేయాలి.మరియు మొక్కజొన్న, రాగి,కంది,పంటలకు యూరియాకు బదులుగా నానో యూరియా నానో డీఏపీ వంటి ద్రవరూప ఎరువులను వాడడం చాలా మంచిది ఇవి వాడడం వలన నేల సామర్థ్యం సారవంతంగా ఉండడంతోపాటు నేల ఆరోగ్యం చెడిపోకుండా ఉంటుందని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది చంద్రశేఖర్,మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**- రాయితీ ఉలవల కోసం రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోండి.**
**మండల వ్యవసాయ అధికారి ముస్తఫా.**

ధర్మవరం రూరల్,మేజర్ న్యూస్ పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా రాయితీ ఉలవల కోసం రైతు సేవ కేంద్రాలలో రైతులు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఇందులో భాగంగావసంతపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ముస్తఫా మాట్లాడుతూ రైతు సోదరులు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని, లాభసాటిగా వ్యవసాయం చేయవలసిందిగాసూచించారు. వేరుశనగ పంటలో తప్పనిసరిగా ఎకరాకు 200 కేజీల జిప్సం వేసుకోవాలని రక్షక పంటగా పొలం చుట్టు జొన్న పంట విత్తుకోవాల్సిందిగా తెలిపారు.అలాగే పంటలో పురుగుల ఉధృతి కనుక్కోవడానికి లింగాకర్షణ బుట్టలు పక్షిస్తావరాలు పెట్టుకోవాల్సిందిగా తెలిపారు. కంది పంట ప్రస్తుతం మండల వ్యాప్తంగా పూత దశలో ఉంది కావున పంటను పురుగుల ఉధృతి నుండి కాపాడుకోవడానికి సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. గూడు పురుగు నివారణ కోసం లీటరుకు 4 గ్రాములు చొప్పున ఇమామెక్టిన్ బెంజోయేట్ పిచికారి చేయవలసిందిగా రైతులకు సూచించారు. ధర్మవరం మండలానికి 300 క్వింటాల్లో ఉలువలు కేటాయించడం జరిగింది అని తెలిపారు. అవసరమైన రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి నమోదు చేసుకోవాలని మరోసారి సూచించారు.

# 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

చెన్నె కొత్తపల్లి:(మేజర్ న్యూస్) స్థానిక గ్రంథాలయంలో 14 వ తేది నుండి 21 వ తేది వరకు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి జయరాం ఒక ప్రకటనలో కోరారు. వారోత్సవాలలో భాగంగా 14 న ప్రారంభం బాలల దినోత్సవం 15 న పుస్తక ప్రదర్శన ప్రాముఖ్యత,16 న గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుట 17 న కవి సమ్మేళనం రచయితల గురించి చర్చవేదిక, 18 న పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ , క్విజ్, క్రీడా పోటీలు, 19 న మహిళలకు రంగళల్లి, అల్లికలు ఇందిరాగాంధీ జయంతి, 20 నడిజిటల్ గ్రంథాలయాలపైన అవగాహన, వి. లవ్ రీడింగ్ వారోత్సవాల ముగింపు కార్యక్రమాలను నిర్వహిస్తామని కావున విద్యార్థులు, పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జగన్ ను కలిసిన చెలిమి రామయ్య.

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని వైయస్సార్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చెలిమి రామయ్య తాడేపల్లి లోని వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయంలో అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా ధర్మవరం నియోజకవర్గంలోని పలు విషయాలపై చర్చించారు. ధర్మవరం నియోజకవర్గంలోని కార్యకర్తల క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్నిశలు శ్రమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.



# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలి

**- తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**



రాప్తాడు మేజర్ న్యూస్ :ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలి అని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తెదేపా ప్రభుత్వ అన్ని డిమాండ్ చేశారు. బుధవారం నియోజకవర్గ కేంద్రం రాప్తాడులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడాలి %-% ప్రైవేటీకరణను ఆపాలి అనే నినాదాలతో వైఎస్సార్సీపీనియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపాశ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి తహ సిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా ముందుగా దివంగత వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, పేదలకు అందుబాటులో ఉన్న వైద్య విద్యను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కలలలో ఒకటి ను పేదలకు వైద్య విద్య, వైద్యం అందుబాటులో ఉండాలన్నారు. ఆ కలను నెరవేర్చిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం రాష్ట్ర ప్రజలకు నష్టం. ఈ నిర్ణయాన్ని రద్దు చేసే వరకు మా పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించండి

**-విద్యార్థులకు మౌళిక సదుపాయాలను మెరుగుపరచాలి**

**- జిల్లా ఎస్సీ,బీసీ సంక్షేమశాఖ డిడికి ఎస్ఎఫ్ఐ నాయకుల విజ్ఞప్తి**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని..జిల్లా ఎస్సీ, బీసీ సంక్షేమశాఖ డి.డి కుష్బు కొఠారికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలని నవంబర్ 3 నుంచి 7వ తేదీ వరకు ఎస్ఎఫ్ఐ జీపుజాతా నిర్వహించి...వసతి గృహాల్లో పరిస్థితులు, విద్యార్థులను స్వయంగా పరిశీలించాచమని డి.డికి వివరించారు. ఇందులో ప్రధానంగా తాడిపత్రి ఎస్సీ వసతి గృహంలో మినరల్ వాటర్ ప్లాంట్..ఉన్నప్పటికి ప్రారంభించలేదని, వసతి గృహ ఆవరణం పాములు,పందులు, చీడపురుగులకు ఆవాసాలుగా మారాయని వివరించారు.గుత్తి పట్టణంలో ప్రభుత్వ బాలికల పాఠశాలకు వెళ్లే విద్యార్థునులు ఎస్సీ సంక్షేమ హాస్టల్ నుండి దాదాపు రెండున్నర కిలోమీటర్ దూరం ప్రయాణించాల్సిన వస్తోందని...విద్యార్థులకు ఆర్టీసి అధికారులతో మాట్లాడి రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. గుంతకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా గతంలో బాలికల వసతి గృహాన్ని.. మూసివేశారని..తిరిగి ప్రారంభించాలన్నారు. ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఎస్సీ బీసీ బాలుర సంక్షేమ వసతి గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, నూతన భవనాలు నిర్మించాలని కోరారు. ఆత్మకూరులో కూడా జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని,కళ్యాణదుర్గం పట్టణంలో తోటలో వసతి గృహం ఉందని, జనావాసాల్లో ఏర్పాటు చేసి.. విద్యార్థులకు మెరుగైన మౌళిక సదుపాయాలను కల్పించాలని డి.డిని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శివ, నాయకులు విజయ్,ఓము జయవర్ధన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా సంక్షేమ వసతి గృహాల వార్డెన్ల జెఏసీ కమిటి ఎన్నిక

**-జెఏసీ ఛైర్మన్‌గా ఎస్.రామునాయక్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సి.మస్తాన్ ఎన్నిక**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ వసతి గృహాల వార్డెన్ల సమావేశం బుధవారం నగరంలోని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) కార్యాలయంలో ఎస్.రాము నాయక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంక్షేమ వసతి గృహాల వార్డెన్ల సమస్యలపై చర్చించి. అందరి అమోదయోగ్యంతో జెఏసీ నూతన కమిటిని ఎన్నుకున్నారు. జెఏసీ అధ్యక్షులుగా ఎస్. రాము నాయక్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సి.మస్తాన్, వైస్ ప్రెసిడెంట్స్‌గా ఏ.రాజశేఖర్ నాయుడు, కె.రామాంజినేయరెడ్డి, కె.బయపపరెడ్డి, టి.గురుప్రసాద్, కె. అశ్వర్ధ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈఎన్ మరుతీప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా సిపి చంద్రశేఖర్‌బాబు, జాయింట్ సెక్రటరిలుగా శాంతి, జి.జగన్నాథ్, సి.నాగార్జున,ఈ గోవిందరెడ్డి, జి.ఈరన్న, కె.ఆదినారాయణ, బి.బాబు, ట్రెజరర్‌గా సూరాంజినేయులను ఎన్నుకున్నారు.





## పూడుకుపోయిన డ్రైనేజి..

# ముందుకెళ్లని మురుగునీరు

**దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న రాచానుపల్లి ఎస్సీ కాలనీ వాసులు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**మురుగు నీరు ప్రవహించే..డ్రైనేజి కింద.. పూడిక పేరుకుపోవడంతో..మురుగు నీరు ముందుకు ప్రవహించక. .కాలవలోనే నిలిచిపోవడంతో. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి పంచాయతీలోని ఎస్సీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. రాచానుపల్లి- అక్కంపల్లికి ప్రధాన రోడ్డు పక్కనే ఉన్న ఎస్సీ కాలనీకి అనుకుని మట్టితో తీసిన మురుగు కాలువ ఉంది. మరుగు నీరు.. దిగువకు ప్రవహించేందుకు మధ్యలో డ్రైనేజి ఉంది..అయితే ఈ డ్రైనేజి కింద పూడిక పేరుకుపోయి..మరుగునీరంతా అక్కడి నిలిచిపోయి ముందుకు వెళ్లడం లేదు. దీంతో గత కొన్ని నెలలుగా మురుగునీరు నిల్వతో దుర్వాసన వస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నామని, మా కాలనీల్లో సిమెంట్ సైడు కాలువలు నిర్మించి...మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని ఎస్సీ కాలనీ వాసులు అధికారులను కోరుతున్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రికి భద్రత కల్పించండి - సాకే హరి

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు సేవలందిస్తున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి భద్రత కల్పించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ సుబ్రహ్మణ్యముకు ఆస్పత్రి సమస్యలు పరిష్కరించాలని సాకే హరి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ పెద్దాసుపత్రిలో విద్యుత్ వైర్లు కత్తిరింపుతో అర్ధరాత్రి ఏఎంసీలోని రోగులు పడిన తీరు బాధాకరమన్నారు. విద్యుత్ వైర్లు కత్తిరించిన వ్యక్తిని గుర్తించి అత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో ఏకంగా ఆక్సిజన్ పైపు కట్ చేశారంటే నిఘా వైఫల్యం పూర్తిగా ఉందన్నట్లు తెలుస్తోందన్నారు. రోగులు, బంధువుల వస్తువులు చోరీకి గురవుతున్నాయని, అలాగే వాహనాల దొంగతనాలు పెట్రేగిపోతున్నాయన్నారు. వేలాది మంది పేద ప్రజలు ఆసుపత్రికి అనారోగ్య బారిన పడి వస్తుంటే డాక్టర్లు మాత్రం ప్రైవేటు ఆసుపత్రిలో ఎక్కువ సమయం వైద్య సేవలు అందించడం అన్యాయమన్నారు. కొంతమంది డాక్టర్లు తమ ప్రైవేట్ హాస్పిటలకు రెఫర్ చేసుకోని లక్షల రూపాయలు గుంజుతుండడం జరుగుతోందన్నారు. అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే శానిటేషన్ వర్కర్స్ ను తొలగిస్తామన్న నిబంధన సరైనది కాదని ఏ ఒక్క కార్మికునికి అన్యాయం జరిగిన చూస్తూ ఊరుకునేది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియూ నగర అధ్యక్షుడు దావీదు, జేఏసీ నాయకులు రామకృష్ణ, అజయ్, నారాయణస్వామి, కదరయ్యలు పాల్గొన్నారు.

# రెండు గదులు 5వరకు తరగతులు.. చెట్ల కింద చదువులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్నవి రెండు గదులు, నిర్వహించే తరగతులు 5వరకు, చదివే విద్యార్థులు 65మంది రెండు గదుల్లో 4, 5వ తరగతి విధ్యార్థులు కూర్చోగా మిగిలిన 1, 2, 3వ తరగతి విద్యార్థులు బయట వరండాలో మరియు చెట్ల క్రింద కూర్చొని చదువుకునే పరిస్థితి ఏర్పడుతుందని, అలాగే బియ్యం బస్తాలు వేసుకోవడం కోసం రూమ్ లేకపోవడంతో తరగతి గదుల్లోనే నిల్వ ఉంచే పరిస్థితి ఏర్పడింది. పాఠశాలలో ఐదు మంది ఉపాధ్యాయులు వుండగా కనీసం టాయిలెట్లు కూడా లేవని ఉపాధ్యాయులు వాపోయారు. కూటమి ప్రభుత్వంలో క్రొత్త విధ్యా విధానం క్రింద 5 తరగతులకు 5 మంది ఉపాధ్యాయులను నియమించారు. ఇక్కడ అరకొర చాలా ఇబ్బంది పడుతున్నట్లు ఉపాధ్యాయులు వాపోయారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు కోరారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**తహసిల్దార్ ఓబులేసు**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఓబులేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ ఓబులేసు, గృహనిర్మాణ శాఖ డివిజనల్ ఇంజనీర్ విజయభాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లులేని పేదలందరికీ ఇంటిని అందించే కార్యక్రమంలో భాగంగా మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఇండ్లలో గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గీతమ్మ, ఈశ్వర్ దంపతుల గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మారుతి ప్రసాద్, వీఆర్వో రాజశేఖర్, స్థానిక నాయకులు కర్తనపర్తి రామాంజనేయులు, డీలర్ ఓబులేష్, సచివాలయ సిబ్బంది, గ్రామప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జాతీయ పోటీలకు ఎంపికైన హనకనహాల్ విద్యార్థి సుస్మిత



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయా పోటీలకు ఎంపిక అయిన హనకనల్ విద్యార్థిని బోయ సుస్మిత. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయింది గత వారం విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల విద్యార్థిని బోయ సుస్మిత జాతీయ స్థాయా నెట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రధాన ఉపాధ్యాయుడు వై వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు. రాజస్థాన్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి బోయ సుస్మితను వ్యాయామ ఉపాధ్యాయురాలు కె సరితను ప్రధానోపాధ్యాయులు వై వేణుగోపాల్, విద్యార్థిని తండ్రి వసంత్ కుమార్, ఉపాధ్యాయులు మునేయ్య, రవీద్ర, ప్రసాద్, శ్రీనివాసరావు, ప్రసన్న, ఆదినారాయణ, నాగిరెడ్డి అభినందించారు.

# వార్డు అభివృద్ధికి కృషి చేయండి అంటూ లోకేష్‌కి వినతిపత్రం అందించిన కురుబ సురేష్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహించడం జరిగింది. గుంతకల్లు పట్టణం 7వ వార్డుకు నివాసి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురుబ సురేష్ 7వ వార్డు నందు రోడ్లు, డ్రైనేజి కల్పించడంతోపాటు విద్య సదుపాయాలను మెరుగుపరచి, వార్డు అభివృద్ధికి కృషి చేయాలని వినతిపత్రం రూపంలో లోకేష్ కి విన్నవించుకోవడం జరిగింది. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ హామీ ఇవ్వడం జరిగింది. వ్యక్తిగత సమస్య కాకుండా ప్రజా సమస్యలపై వినతి పత్రం అందించడం అభినందించాల్సిన విషయమని, ఇలాగే ప్రజల పట్ల పోరాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.

## తాగునీటి కోసం రోడ్డెక్కిన

# కనసయ్యగుట్ట వాసులు



కుందుర్పి, మేజర్ న్యూస్ : తాగునీటి కోసం ప్రజలు రోడ్డు పై బైటాయించిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న కనసయ్యగుట్ట వాసులు తమకు తాగునీరు ఇబ్బందిగా ఉందంటూ బుధవారం ప్రధాన రహదారిపై బేటాయించి రోడ్డుకు అడ్డంగా కూర్చున్నారు. స్థానిక పోలీసులు కలగజేసుకుని తాగునీటి సమస్య కోసం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులను సంప్రదించాలని తెలియజేయ డంతో అనేకమంది మహిళలు ఎంపీడీవో కార్యాలయం ప్రధాన గేటు వద్ద ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. తమకు మూడు నెలలుగా తాగునీరు సక్రమంగా అందకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, ఎండా కాలం వస్తే తమ పరిస్థితి ఏమిటని అధికారులను నిలదీశారు. ప్రజలతో డిప్యూటీ ఎంపీడీవో బాలాజీ మాట్లాడుతూ ఆ ప్రాంతంలో తాగునీటి సమస్య ఉన్నది వాస్తవమేనని తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని ప్రస్తుతం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ట్యాంకర్ల ద్వారా నీళ్లు అందిస్తున్నాం, ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలియజేశారు. అనంతరం సమస్యతో కూడిన వ్యక్తి పత్రాన్ని డిప్యూటీ ఎంపీడీవోకు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కనసయ్యగుట్ట ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే

# అభివృద్ధి సంక్షేమం : ఎంపీ, ఎమ్మెల్యే

### అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



**గుత్తి, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమాన్ని యంపి అంబిక లక్ష్మీ నారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. యంపి నిధులతో మంజూరైనా పలు అభివృద్ధి పనులను బుధవారం యంపి అంబిక లక్ష్మీ నారాయణ, గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. పట్టణంలో ఏండ్లుగా తాగునీటితో ఎదుర్కొంటున్నా ప్రజల సమస్య పరిష్కరించేందుకు రూ.20లక్షల యంపి నిధులు మంజూరైనా పైపులైన్ పనులను ప్రారంభించారు. అదేవిధంగా కరిడికొండ గ్రామంలో రూ.10లక్షల యంపి నిధులతో ఏర్పాటు చేసిన సిమెంటు రోడ్డు యంపి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అర్థిక లోటు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. తల్లికి వందనం సంవత్సరానికి ఉచితంగా మూడు సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో అనేక పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, నాయకులు రవితేజ, నారాయణ స్వామి, హిమబిందు, సుధాకర్ నాయుడు, ప్రభాకర్ నాయుడుతో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








## ప్రభుత్వ మెడికల్ కళాశాలల..

# ప్రైవేటీకరణ కానివ్వం

### ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేంతవరకు పోరాటం కొనసాగిస్తాం

**అనంతలో ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

**భారీగా తరలివచ్చిన యువత, వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను.. చంద్రబాబు ప్రభుత్వం .. ప్రైవేటీకరణ చేసి తన బినామీలకు.. కట్టబెట్టాలని చూస్తుందని... ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ కానివ్వమని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీక రణకు వ్యతిరేకంగా బుధవారం అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో 'ప్రజా ఉద్యమం' నిరసన ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్‌క్లాక్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దోచుకోవడం.. దాచుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళ్తోందన్నారు. పేనుకు పెత్తనం ఇస్తే నెత్తంతా కొరికేసిన ట్లు రాష్ట్రంలో పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో రూ.8 వేల కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి ఏడు కళాశాలలను అందుబాటులోకి తెచ్చారని గుర్తు చేశారు. మిగిలిన 10 మెడికల్ కాలేజీల్లో 30 శాతం నుంచి 70 శాతం వరకు పనులు చేసినట్లు చెప్పారు. కానీ, చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 10 కళాశాలలను తన బినామీలు, బంధువులు, వర్గీయులకు కట్టబెట్టేందుకు ప్రైవేట్‌పరం చేయడానికి జీవో విడుదల చేశారన్నారు. దీని కారణంగా పేద ప్రజలకు వైద్య విద్యతో పాటు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులో ఉండదని తెలిపారు. వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కోవిడ్ ఉన్నా వైద్య రంగంలో అనేక సంస్కరణలు తెచ్చారని గుర్తు చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో వేలాది పోస్టులు భర్తీ చేయడమే కాకుండా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను తెచ్చారన్నారు. ఆరోగ్యశ్రీ బలోపేతం చేశారని తెలిపారు. చంద్రబాబు వచ్చాక వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరే కంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంతో ప్రభుత్వ మెడికల్ కళా శాలల పరిరక్షణకు ప్రజా ఉద్యమం కొనసాగుతోందని, ఇప్పటికే కోటి సంతకాల సేకరణకు పార్టీలకు అతీతంగా మద్దతు వస్తోందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీల్లో లక్షలాది మంది భాగస్వాములయ్యారని తెలిపారు. ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసినా ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాల తెచ్చావా? అని చంద్రబాబును ప్రశ్నించారు. మనం ఎన్నాళ్లు ఉన్నామన్నది కాదని, ఏం మంచి చేశామన్నది ముఖ్యమన్నారు. చరిత్రలో నిలిచిపో తుందని హితవు పలికారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు ఉద్యమం చేస్తామని, న్యాయపోరాటం కూడా ఉంటుందని స్పష్టం చేశా రు. టెండర్లలో ఎవరైనా పాల్గొని మెడికల్ కళాశాలలను దక్కించుకుంటే మళ్లీ వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటామని ఇప్పటికే వైఎస్ జగన్ చెప్పిన విషయాన్ని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు మేల్కొని జీవోను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహించాలన్నారు. ర్యాలీ అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజన, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు మహాలక్ష్మి శ్రీనివాస్, బిసి రమేష్ గౌడ్, నదీమ్ అహ్మద్, సాకే చంద్రశేఖర్, వెన్నపూస రవీంద్రారెడ్డి, గుజ్జల లక్ష్మణ్ కుమార్ విద్యార్థులు, యువత, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మట్కా బీటర్ అరెస్ట్...

### రూ.36వేల నగదు స్వాధీనం - ఎస్ఐ లోకేష్

**కంబదూరు, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని వైసీ పల్లి గ్రామానికి చెందిన ఒక అనుమానితుడు మట్కా నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు, ఆ గ్రామానికి వెళ్లి విచారించగా, వాస్తవమని తెలిశాక తన సిబ్బందితో కలసి దాడులు చేపట్టామని స్థానిక ఎస్ఐ లోకేష్ బుధవారం మీడియాకు తెలిపారు. అతని వద్ద నుండి మట్కా కు వినియోగిస్తున్న ఒక మొబైల్ తో పాటు 36 వేల 150 రూపాయల నగదును స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన చెప్పారు. ఉన్నతాధికారుల ఉతర్వుల మేరకు మండల వ్యాప్తంగా విస్తృత దాడులను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన సహించే ప్రసక్తే లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. కరువు ప్రాంతమైన ఈ మండలంలో జూదానికి బానిస అయి కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయవద్దని ఆయన యువతకు, నిర్వాహకులకు సూచిస్తున్నారు. మార్పు రాని ఎడల రౌడీ షీటర్ కింద కేసులను బనాయిస్తామని ఆయన తెలియజేశారు. మండల వ్యాప్తంగా ఇంకా ఎక్కడైనా సరే రహస్యంగా పేకాట, మట్కా, బెట్టింగ్ ఆడుతున్నట్లు తెలిస్తే 9490108374 అనే నెంబర్ కు సమాచారాన్ని చేరవేయాలని ఆయన మండల ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఓబుల్ పతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా

### అందరికీ సొంత ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్** : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ముద్దిరెడ్డి పల్లి మరియు మార్కండేయ నగర్ లో నూతన గృహ నిర్మాణానికి మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున భూమి పూజ చేసి మరియు నూతన గృహాలను లబ్ధిదారులతో గృహ ప్రవేశాలను చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం తక్కువ మరియు మధ్య ఆదాయ వర్గాలకు సరసమైన గృహాలను అందించడానికి ప్రారంభించినది ఈ ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం. ఈ పథకంలో అర్హత కలిగిన వారికి గృహ రుణంపై సబ్సిడీ ఇవ్వబడుతుందని అన్నారు. అర్హత ప్రమాణాలు వ్యక్తి ఆదాయం, నివాస స్థలం, సొంత ఇల్లు లేని వారు ఈ పథకం కింద నూతన గృహాలను నిర్మించుకోవచ్చని, దేశంలోని మురికివాడలను నిర్మూలన చేసి, అన్ని పట్టణ గృహాలకు పక్కా ఇల్లు అందించడమే ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం లక్ష్యమని తెలిపారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారులకు 450మందికి గృహ రుణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హరీష్ కుమార్, ఉప్పర చంద్ర, హౌసింగ్ ఏఈ ఫణిరాజ్, హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ జిల్లా అధికార ప్రతినిధిగా నరసింహులు ఏకగ్రీవం

### రాష్ట్ర అధ్యక్షులు బాల గురుస్వామికి కృతజ్ఞతలు తెలిపిన నరసింహులు



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బ్రాహ్మణ అధికార ప్రతినిధిగా గుండి గాని పల్లి నరసింహులను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు బాల గురుస్వామి ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు గా భజంత్ రెడ్డి తిమ్మప్పను, జిల్లా అధికార ప్రతినిధిగా నరసింహులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు బాల గురుస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి ప్రతినిధి నరసింహులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నాయి బ్రాహ్మణ సమస్యలపై శక్తివంచనీయ లేకుండా పోరాటం చేస్తానని, రాష్ట్ర అధ్యక్షులు బాల గురుస్వామి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తానని ఆయన పేర్కొన్నారు.

## మట్టి పరీక్షలు చేయించండి సారవంతమైన భూమిలో దిగుబడి పొందండి

### ఆత్మ పిడి పద్మలత



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రతి రైతు మట్టి పరీక్షలు చేయించి సారవంతమైన భూములలో మంచి దిగుబడి పొందాలని ఆత్మా పీడి పద్మలత పేర్కొన్నారు. మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు మట్టి పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మ పిడి పద్మలత, రూబియా బేగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు అనేకరకాల పంటలను సాగు చేసి రైతులను నష్టపోకుండా ఉండేందుకు మీ పొలాల్లో మట్టి సేకరించి వాటికి పరీక్షలు జరిపి అందుకు అవసరమైన ఎరువులు వాడేందుకు మంచి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుసుమగిరి రైతు ఉత్పత్తి సంఘం సీఈఓ నరసింహమూర్తి, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, అనేకమంది రైతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, వరి పంట పొలాల పరిశీలన

### షేక్షానిపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మొక్కజొన్న, వరి పంటలు సాగు చేసిన రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకు స్వస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏడిఏ ఎస్. సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు తెలిపారు. బుధవారం మండలంలోని షేక్షాన్నిపల్లి పొలాల్లో వ్యవసాయ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ, యంత్ర పరికరాల సబ్సిడీ పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో అందించే డ్రిప్పు పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతుల సాగు చేసిన మొక్కజొన్న, వరి పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మొక్కజొన్న పంట ఆరోగ్యంగా, ప్రస్తుతం కంకి పాలు పోసుకునే స్థితిలో ఉందని గుర్తించారు. మొక్కజొన్న పంటను కత్తెర పురుగు ఆశిస్తున్నట్లు, దీని నివారణకు కార్బో ఫిరాన్ ఎకరాకు 10 కేజీల చొప్పున సుడులలో వేయాలన్నారు. లేదంటే ఇమామెట్టిన్ బెంజోయేట్ మందును 2 గ్రా ఒక లీటర్ నీటిలో కలిపి మందు ద్రావణాన్ని ఒక సీసాలో పోసుకొని సుడులలో జారవిడిస్తే మేలన్నారు. వరి పైరు కంకి పాలు పోసుకునే దశలో ఉందని, పంటకు కాండం తొలుచు పురుగు సోకే అవకాశం ఉందని, పురుగు నివారణకు ఖాతాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలను ఎకరాకు 8 కేజీల చొప్పున వరి పొలంలో చల్లాలని రైతులకు సూచించారు. సుడిదోమ సోకే అవకాశం ఉన్నందున దీని నివారణకు మెట్రో జిన్ 120 గ్రా 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి ముదుళ్లకు పడేవిధంగా వేసినచో సుడిదోమ సమర్థవంతంగా నివారించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటనారాయణ, భరత్ రాజ్, గ్రామ ఉద్యాన సహాయకురాలు రాజేశ్వరి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### పేదలకు వైద్యం అందుబాటులోకి రావడం...

# చంద్రబాబుకు నచ్చడం లేదు

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉరవకొండలో ప్రజా ఉద్యమ ర్యాలీ

### చంద్రబాబు ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సంపద సృష్టించి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్న చంద్రబాబు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం ఉరవకొండలో మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ప్రజా ఉద్యమ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణములోని పదవ వార్డు పార్క్ ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి పాత బస్టాండ్ గడియార స్తంభం మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అన్ని పథకాలు నిర్వీర్యం చేసిందని, ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా, ఇన్సూరెన్స్ రైతులకు అందడం లేదని జగన్ ప్రభుత్వంలో 85లక్షల మంది రైతులు ఇన్సూరెన్స్ లబ్ధి పొందితే కూటమి ప్రభుత్వంలో కేవలం 9లక్షల మందికి మాత్రమే ఇన్సూరెన్స్ చేయించుకున్నట్లు గుర్తు చేశారు. రైతుల తరపున జగన్ ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించి అన్నదాతను అందుకున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి రావడం చంద్రబాబుకు నచ్చడం లేదని, ఆయన కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. 10ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ యాజమాన్యాలకు అప్పజెప్పే చంద్రబాబు నిర్ణయాన్ని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీల పీ పీ పీ విధానాన్ని వ్యతిరేకిస్తూ గ్రామ గ్రామాన రచ్చబండ నిర్వహిస్తూ సంతకాల సేకరణ




చేపట్టినట్లు చెప్పారు. కొత్త మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో సంతకాలు చేసేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, ప్రజా సంఘాలు, సామాజిక వేత్తలు పోటీ పడుతున్నట్లు గుర్తు చేశారు. ఊరూరా రచ్చబండ నిర్వహించి, కోటి మందితో సంతకాలు సేకరించి వాటిని గవర్నర్ కు అందజేస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 17 నెలల్లో రూ.2.50లక్షల కోట్లు అప్పులు చేసిందని, మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి ఐదేళ్లలో రూ.5వేల కోట్లు వ్యయం చేస్తే సరిపోతుందని గుర్తు చేశారు. చంద్రబాబు సర్కారు అధికారంలోకి రాగానే ప్రజారోగ్యాన్ని గాలి వదిలేస్తూ ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని, నెట్వర్క్ ఆసుపత్రులకు బకాయిలు చెల్లించకపోవడంతో రోగులకు వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం బెల్టు దుకాణాలు, జూద గృహాలు విచ్చలవిడిగా నడుస్తున్నా పట్టించుకునే వారు లేరన్నారు. చంద్రబాబు ప్రజాభిప్రాయాన్ని గౌరవించి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేట్ యాజమాన్యాలకు అప్పజెప్పే తన నిర్ణయాన్ని విరమించుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టారు. సంబంధిత వినతి పత్రాన్ని రీ సర్వే ఉప తహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు వెలిగొండ నరసింహులు, నారాయణరెడ్డి, దేవి బాయ్, ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరన్న, కె. వి రమణ, ఎర్రి స్వామి రెడ్డి, ఈడిగ ప్రసాద్, కరణం భీమిరెడ్డి, బసవరాజు, అశోక్ కుమార్, బోయ సుశీలమ్మ, వార్డు సభ్యులు ఓబులమ్మ, కొడికి గోవిందు, మూలగిరిపల్లి ఓబన్న, ఆమిద్యాల రాజేష్, వడ్డే ఆంజనేయులు, గందోడి మారేష్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయాలు పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

**బొమ్మనహళ్, మేజర్ న్యూస్ :** కనేకల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని బొమ్మనహాళ్ మండలంలోని అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియుల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారు. 99 రూపాయలకు విక్రయించవలసిన చీప్ లిక్కర్ ను 130 నుంచి150రూపాయలకు విక్రయిస్తున్నారు. 130కు విక్రయించవలసిన అడ్మిరల్ ను 160 రూపాయలకు విక్రయిస్తూ మద్యం ప్రియులను దోపిడీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యమును ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులలో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాలలో ప్రతి దుకాణాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎమ్మార్పీ రేటుకే విక్రయించేటట్లు చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## చిన్నారులకు చెడిపోయిన కోడిగుడ్లు.





**బొమ్మనహాల్, మేజర్ న్యూస్:** కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బొమ్మనహాల్ మండలంలోని పలు గ్రామాలలో అంగనవాడి కేంద్రాల్లో చిన్నారులకు చెడిపోయిన కోడిగుడ్లు పంపిణీ చేస్తున్నారు. కోడిగుడ్లు ఉడకపెట్టితే చెడిపోయినవి చిన్నారులకు ఇస్తున్నారు. దీంతో పిల్లలుఅనారోగ్య పాలవుతున్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పగిలిపోయిన గుడ్లు కుళ్లిపోయి పురుగులు దర్శనమిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు కూరగాయలు బిల్లు ఆరు నెలలుగా మంజూరు చేయకపోవడంతో ఏ అంగన్వాడి కేంద్రంలోనూ మెనూ ప్రకారం పిల్లలకు అన్నం వడ్డించడం లేదని ఆరోపణ వినిపిస్తున్నాయి. అంగన్వాడి కేంద్రాలలో మెనూ చాట్ అమలు చేయడం లేదు. అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేయవలసిన సిడిపిఓ, సూపర్వైజర్లు సెంటర్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఇష్టారాజ్యంగా మెనూ పాటిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అంగన్వాడి కేంద్రాలపై తనిఖీలు ముమ్మరం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## భార్య గొంతు కోసిన భర్త

### ప్రథమ చికిత్స కొరకు బాధితురాలను ప్రభుత్వాసుపత్రికి తరలింపు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రూరల్ పరిధిలోని బోరంపల్లి గ్రామంలో భార్యను భర్త గొంతు కోసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం తెలుసుకున్న సీఐ హరినాథ్ రెడ్డి వివరాలు ఇలా ఉన్నాయి. బోరంపల్లి గ్రామంలో హరిజన ఎర్రి స్వామి తన భార్య రత్నమ్మ పై తరచు అనుమానంతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు సిఐ తెలిపారు. హరిజన రత్నమ్మను చికిత్స కొరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ హరినాథ్ రెడ్డి తెలిపారు. ముద్దాయిని అరెస్టు చేసి విచారిస్తున్నట్లు సిఐ హరినాథ్ రెడ్డి తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ పక్కా ఇళ్లు.

### - మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు.



**మడకశిర, రూరల్ న్యూస్:** ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు కళ్ళుమరి గ్రామంలో ఇళ్లు లేని పేదలను గుర్తించి వారికి నూతన గృహాలను ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిర్మిస్తామని అందులో భాగంగా ప్రభుత్వ అధికారులు బుధవారం గ్రామంలో సర్వే చేపట్టారని మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇల్లు లేని లబ్ది దారులకు పక్కా గృహం మంజూరు చేయాలని ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ, ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో కళ్ళు మరి గ్రామంలో ఇల్లు లేని లబ్ది దారులకు ఆవాస్ యోజన ద్వారా సర్వే చేసి మొబైల్ యాప్ లో అర్హులైన లబ్దిదారుల వివరాలను గృహం మంజూరు కొరకు అధికారులు అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు సర్పంచ్ పెద్ద మూర్తి,నరసన్న, డీలర్ మధుసూదన్, నాగభూషణం, మారుతీ రెడ్డి, తాడన్న నరసన్న, ఫీల్డ్ అసిస్టెంట్ సోము, రాజగోపాల్, గోవింద్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్యంలో ఇరు వర్గాల ఘర్షణ

**ఓ ప్రేమ పెళ్లి వ్యవహారంలో ఇరు వర్గాలకు తాకిన ఘర్షణ**

**బైలాటకు సంబంధించి మాట్లాడకుందాం రండి అని పిలిచి చితకబాదిన కేంచినపల్లి బుల్లెట్ రుద్రయ్య వర్గం**

**ఇరు వర్గాల ఘర్షణలో 8 మందికి తీవ్ర గాయాలు**

**ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు నిర్ధారణ**



డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామంలో ఓ ప్రేమ పెళ్లి వ్యవహారంలో ఇరు వర్గాల ఘర్షణకు దారితీసింది.. ఈ నేపథ్యంలో బుల్లెట్ రుద్రప్ప బైలాటకు సంబంధించి మాట్లాడుకుందాం రా అని పిలిచి బూదిరి చిత్రయ్య సంబంధించిన బంధువులను ఎనిమిది మందిని కర్రలతో, రాళ్లతో చితకబాదారు.. ఈ సందర్భంగా పక్కా ప్లాన్ ప్రకారం బుదిరి వర్గానికి సంబంధించిన చౌడేష్, మంజు, శివ, తిప్పేరుద్ర, పై న్నయ్య, వన్నూరు స్వామి బైలాటకు సంబంధించిన విషయమై ఇరువర్గల్లో ఘర్షణ తలెత్తింది. గాయపడ్డ వారిని హుటా హుటిన రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందులో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది.. ఈ విషయమై ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ని వివరణ కోరగా జరిగిన ఘటన పూర్వాపరాలు పరిశీలించి ఘటనపై సమగ్రమైన విచారణ చేయిస్తామని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంచాయతీ సిబ్బంది జట్టు ఎంపిక..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా లోని పుట్టపర్తి, ధర్మవరం డివిజన్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ధర్మవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో, జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయం, పుట్టపర్తి సిబ్బంది, డివిజనల్ పంచాయతీ కార్యాలయం, ధర్మవరం సిబ్బంది స్టేట్ లెవెల్ జట్టు ఎంపికకు అర్హత సాధించారు. వీరిలో కె. మహేష్, జూనియర్ అసిస్టెంట్ – కేరమ్స్, వాలీబాల్ జట్లకు ఎంపిక య్యారు, అదేవిధంగా ఎం. ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి ,కేరమ్స్ జె . జగదీష్, డీ.ఏ, కేరమ్స్, వాలీబాల్. జి. ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి, కేరమ్స్. కె. రాఘవేంద్ర ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ (డీఎల్‌పీఓ కార్యాలయం, ధర్మవరం) కేరమ్స్ రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన సిబ్బంది వారు, 2025 నవంబర్ 19 నుండి 22 వరకు విజయవాడలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ టీమ్ సెలెక్షన్ కాంపిటీషన్స్‌లో వీరు పాల్గొననున్నారు.

# సిఎస్ఐ రాయలసీమ అధ్యక్ష మండల ఎన్నికలు

**- వైస్ ప్రెసిడెంట్ గా రెవ.డా.జే. బెన్వ ర్ గెలుపు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సిఎస్ఐ రాయలసీమ అధ్యక్ష మండల 33 వ సర్వసాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025–2028 కార్యవర్గ ఎన్నిక లలో రైట్ రెవ. డాక్టర్ పిడిఎస్ జే బెన్వార్ వైస్ ప్రెసిడెంట్ గా అత్యధిక మెజారిటీతో గెలిచారు. ఈయన స్థానిక సి ఎస్ ఐ హెూలీ ట్రినిటీ చర్చ్ లో పాస్టర్ గా,డిసి గాను సేవలు అందిస్తున్నారు. సెక్రటరీగా రెవ. డాక్టర్. సి ఆనందరావు , అసిస్టెంట్ సెక్రటరీ నేసి , ట్రెజరర్ దానియేలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సి ఎస్ ఐ హెూలీ ట్రినిటీ చర్చ్ కార్యదర్శి యస్ జాన్ చంద్రశేఖర్, ట్రెజరర్ డి ఇమ్మానియేల్, డాక్టర్ జాన్ సుధీర్, శామ్యూల్ చార్లెస్, రెవరెండ్ సువార్త, మంజుల బెన్వార్, దివాకర్, సురేష్, దీవనమ్మ అభినందించారని పాస్టర్ వి. మనసే తెలియజేశారు.

# పేదలందరి సొంతింటి కల నెరవేరుస్తాం

**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** 2029 నాటికి పేదలందరి సొంతఇంటి కల నెరవేరుస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 అర్బన్ పథకం ద్వారా మంజూరైన ఇంటి నిర్మాణానికి బుధవారం లబ్దిదారులతో కలిసి ఆయన భూమి పూజ లో పాల్గొన్నారు.. అలాగే నిర్మాణం పూర్తి అయిన ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు సొంతింటి గృహప్రవేశాలను పండుగ వాతావరణంలో చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం నియోజకవర్గ వ్యాప్తంగా 13,311 పక్కా ఇళ్లతో పాటు 1,791 టిడ్కో ఇళ్లను మంజూరు చేసిందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఒక సెంటు స్థలంలో ఇంటి నిర్మాణం పేరుతో భారీగా మోసం చేసిందన్నారు. జగనన్న కాలనీల కోసం రైతులతో కారుచౌకగా భూములు కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఎక్కువ ధరకు విక్రయించి సుమారు రూ.3 కోట్లకు పైగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. పేదల గృహనిర్మాణ పథకాన్ని వైసీపీ పూర్తిగా విస్మరించిందని, ఆ పథకం ఆ పార్టీ నాయకులకు మాత్రం మేలు చేకూర్చిందని విమర్శించారు. 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజల్లో సొంతింటి ఆశలు మళ్లీ చిగురించాయన్నారు. ప్రజల ఆశలకనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో 773 ఇళ్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 2029 నాటికి ఇళ్లు లేని పేదలందరికి పక్కా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్లు టంకశాల హనుమంతు, పురుషోత్తం, బండి భారతి, వార్డు ఇంచార్జులు రావుత్ రాజశేఖర్, ఎల్లప్ప, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడులో అన్న క్యాంటీన్ పనులు 90 శాతం పూర్తి

**-మిగిలిన పది శాతం పనులు త్వరగా పూర్తి చేయాలన్న పరిటాల సునీత**

**-అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

**-పేదలు ఆకలితో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్న సునీత**

**-రాప్తాడులో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనుల పరిశీలన**



**రాప్తాడు మేజర్ న్యూస్:** కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన అన్న క్యాంటీన్ పనులు రాప్తాడు మండల కేంద్రంలో శర వేగంగా సాగుతున్నాయి. ఈ పనులను ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మేర పనులు పూర్తయ్యాయన్నది అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ నాణ్యతను కూడా పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం పక్కన నూతనంగా 50 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కూడా పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు మండల కేంద్రంలో పేదలకు, కూలీలకు ఉపయోగపడే విధంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలన్నది మొదటి నుంచి అనుకుంటున్నట్లు చెప్పారు. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి అన్న క్యాంటీన్ మంజూరు చేశారన్నారు. 61 లక్షల రూపాయలతో ఈ క్యాంటీన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. జులై 4వ తేదీన పనులు ప్రారంభించామని... ఇప్పటికే 90 శాతం మేర పనులు పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన 10 శాతం కూడా వేగంగా చేయాలని ఆదేశించామన్నారు. త్వరలోనే అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామన్నారు. పేదలు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశంతోనే ఈ క్యాంటీన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాప్తాడు మండల కేంద్రానికి ప్రతిరోజు వందలాది మంది కూలీలు కూడా వచ్చి వెళుతుంటారని.. వారికి కూడా ఉపయోగపడే విధంగా క్యాంటీన్ ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు అన్నం పెట్టే ఈ క్యాంటీన్లను కూడా మూసివేసారని.. అందుకే వారికి ప్రజలు అమ్మ తగిన బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయకుమారి, మండల కన్వీనర్ పంపుకొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, సర్పంచ్ సాకేత్రిపాల్, తెదేపా నాయకులు గంగలకుంట కృష్ణ, సాకే జయరాముడు, సోమర నారాయణస్వామి, కేశవ, సాకే నారాయణస్వామి, జూటూరు రామకృష్ణ ,తలారి శివ, నరేంద్ర తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలసాకారం చేయడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే శ్రావణి శ్రీ**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**కూటమి ప్రభుత్వ పేదల కల సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ అన్నారు. మండల పరిధిలోని అమ్మవారిపేట లో రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరై, నిర్మించిన నూతన గృహప్రవేశాలకు బుధవారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామంటూ, పేద ప్రజలను మభ్యపెట్టిందని అయితే కూటమి ప్రభుత్వం అలా కాదని ఆమె అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల కోసం అవలంబిస్తున్న పథకాలే అందుకు నిదర్శనమని ఆమె అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం పేదల కోసం ఇచ్చిన హామీ మేరకు మరి కొద్ది రోజుల్లో మూడు సెంట్లు కూడా అధికారులతో కలిసి రూపకల్పన చేస్తున్నట్లు ఆమె అన్నారు. అనంతరం అమ్మవారిపేటలోని దళితవాడలో మండల అధికారులతో కలిసి సమస్యలను తెలుసుకుంటూ దళితవాడను కలియతిరిగారు. అమ్మవారిపేట మహిళ గ్రామ సంఘానికి సంబంధించిన కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని ఏపిఎం అనిత, అన్మినేటర్లు, సంఘ సభ్యులు కలసి వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కేశవ నాయుడు, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీపీ సునీత,హౌసింగ్ డి ఇ రామ్మూర్తి, ఇన్చార్జి ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది, నీటి సంఘం ప్రెసిడెంట్ సోము,రవింద్ర మాజీ కన్వీనర్ ఆది, ఓబుళపతి, రామచంద్ర రెడ్డి, డీలర్ సుధాకర్,నాగేష్ సంజప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**తలుపుల, మేజర్ న్యూస్ :** ఈనెల 16న మాల మహానాడు రాష్ట్ర మహాసభలను అన్నమయ్య జిల్లా మదనపల్లి లో నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర కమిటీ సభ్యులు కొప్పుల రామచంద్ర తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్క రించారు. ఈ మహాసభలకు రాష్ట్ర నాయకులతో పాటు జాతీయ నాయకుల సైతం హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్రం లోని మాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఎస్సీ వర్గీకరణ ద్వారా జరిగిన అన్యాయం, మాలలపై దౌర్జన్యం, ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి తదితర అంశాలపై చర్చించడంతో పాటు వివిధ అంశాలపై తీర్మానాలు సైతం చేయడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోని మాల మహానాడు నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాలలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి అంజన బాబు, నాయకులు ఎల్వి రమణ,, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమానికి సరుకుల వితరణ



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 12:** డా కె యస్ ఏ ఆర్ గఫూర్ హాస్పిటల్ లోని సెంట్రల్ హాల్ యందు డా అర్షద్ అయూబ్ జ్ఞాపకార్థం అనంతపురం పట్టణ లోని బేరాక అనాథ వృద్ధ ఆశ్రమం వారికి ఒక మాసం నకు సరిపడు, నిత్యావసరం సరుకులు, కూరగాయలు, మరియు వారికి సీజనల్ వ్యాధులకు సరిపడు మందులు ఆశ్రయనిర్వహకులు అయినా శ్రీరాములు కి అందించడం అయినది. ఈ కార్యక్రమం లో డాక్టర్ గఫూర్, హాస్పిటల్ సిబ్బంది డా మమతా శ్రీ, మేనేజర్ షబ్బీర్, మల్లేశ్వరి, నర్సస్ నవ్య, హారిక, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## బి.యాలేరులో ఎస్వి కళాశాల విద్యార్థుల శ్రమదానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎస్వి.డిగ్రీ , పీజీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 2 ఆధ్వర్యంలో బి.యాలేరు గ్రామంలో బుధవారం మూడవ రోజు జాతీయ ప్రత్యేక శిబిరం నిర్వహించారు. కళాశాల వైస్ చైర్మన్ సి. చక్రధర రెడ్డి మార్గదర్శకత్వంలో, గ్రామ సర్పంచ్ ఎ. రేణుకమ్మ సహకారంతో శిబిరం సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఆర్.డి.టి పాఠశాల ఆవరణంలో, గ్రామ ప్రధాన రహదారుల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణ పరిరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎర్రిస్వామి,పంచాయతీ కార్యదర్శి మురళీధర్,పి.ఓలు జి.ఆనంద్ బాబు,టి.సుదర్శన రెడ్డి , వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంచాయతీ సిబ్బంది జట్టు ఎంపిక



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయ, పుట్టపర్తి ధర్మవరం డివిజన్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. నవంబర్ 12న ధర్మవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో, జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయం, పుట్టపర్తి సిబ్బంది , డివిజనల్ పంచాయతీ కార్యాలయం, ధర్మవరం సిబ్బంది స్టేట్ లెవెల్ జట్టు ఎంపికకు అర్హత సాధించారు. వీరిలో ముఖ్యంగా కె. మహేష్, జూనియర్ అసిస్టెంట్ %-% కేరమ్స్, వాలీబాల్ జట్లకు ఎంపికయ్యారు, అదేవిధంగా ఎం. ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి %-% కేరమ్స్ జె . జగదీష్, డీ.ఏ %-% కేరమ్స్, వాలీబాల్. జి. ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి %-% కేరమ్స్. కె. రాఘవేంద్ర ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ (డీఎల్‌పీఓ కార్యాలయం, ధర్మవరం) %-% కేరమ్స్ రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన సిబ్బంది వారు, 2025 నవంబర్ 19 నుండి 22 వరకు విజయవాడలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ టీమ్ సెలెక్షన్ కాంపిటీషన్స్‌లో వీరు పాల్గొననున్నారు.

## పద్మశాలి భవనంకు స్థలం కేటాయించండి

### - జిల్లా కలెక్టర్ కు ఏపీ పద్మశాలి సంక్షేమ, కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో పద్మశాలీయుల కులస్తులకు .. జిల్లా కేంద్రం సమీపంలో కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించాలాని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు ఏపీ పద్మశాలి సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ జిల్లాలో పద్మశాలీయులకు.. సంవత్సరాలు గడుస్తున్న.. ఒక ప్రత్యేక కమ్యూనిటీ భవనం లేదని.. కులస్తుల.. పెళ్లిళ్లు, ఫంక్షన్లు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక కమ్యూనిటీ భవనం అవసరమని కలెక్టర్ కు వివరించారు.

# నేడు చిత్రావతి పార్కు ప్రారంభం

- జాయ్ లూకాస్ రూ.1.20 కోట్లు ఆర్థిక సహకారంతో ఏర్పాటు
- ఆహ్లాదం ఆనందానికి నిలువెత్తు నిదర్శనం
- అట్టహాసంగా ప్రారంభించనున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి చక్రవర్తి రోడ్డు నందు జాయ్ లూకాస్ ఆర్థిక సహాయ సహకారాలతో ఏర్పాటుచేసిన పార్కును గురువారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అటహాసంగా ప్రారంభించనున్నారు. చిత్రావతి రోడ్డు నందు పిల్లలు పెద్దలకు వినోదాన్ని పంచడమే కాకుండా చిత్రావతి నది పక్కనే ఏర్పాటు చేయడంతో ఎంతో ఆహ్లాదాన్ని అందించే పరిస్థితి ఉంది. పిల్లలు పెద్దలు ఉదయం సాయంత్రం ఈ పార్కులో సేద తీరడంతో పాటు అక్కడ ఏర్పాటుచేసిన వివిధ ఈవెంట్లు ద్వారా ఆటలు ఆడుకోవడానికి తగిన సౌకర్యాలు జైలుకాస్ సంస్థ రూ.1.20 కోట్లు విరాళం అందజేయడంతో వీటిని అత్యంత అందంగా ఉండేలా రూపకల్పన చేశారు.

**నేడు ఎమ్మెల్యే చే ప్రారంభం...**

భగవాన్ సత్యసాయిబాబా వీరాభిమాని జాయ్ లూకాస్ సంస్థ అధినేత ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన పార్కును పుట్టపర్తి ఎమ్మెల్యే. పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా గురువారం ఎంతో అటహాసంగా ప్రారంభించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. చిత్రావతి నదికి ఆనుకునే పార్కు ఏర్పాటు చేయడం అందులో రంగురంగుల విద్యుత్ వెలుగుల మధ్య పార్కును శాశ్వత అలంకరణ చేయడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈరోజు ఉదయం సాయంకాలం ఈ పార్కులో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఈ పార్కు కు వెళ్లి అటు ఆహ్లాదంతో పాటు ఇటు వినోదాన్ని పంచే విధంగా ప్రభుత్వ యంత్రాంగం అందరికీ అందరికీ అనువైన రీతిలో పరికరాలు ఏర్పాటు చేశారు. ఈ పార్కులో చిన్నారులకు అనువైన రీతిలో రైలులో వెళ్లినట్లు, ఉయ్యాలలు, వాటర్ ఫౌంటెన్, ఫుడ్ కోర్టు, శారీరిక ఆరోగ్యాన్ని పెంచుకోవడం కోసం కావలసిన వసతులను కూడా ఇక్కడ ఏర్పాటు చేశారు.

**భారీగా తరలి రానున్న భక్తులు టిడిపి శ్రేణులు....**

జాయ్ లుకాస్ సంస్థ సహకారంతో నెలకొల్పిన చిత్రావతి పార్కును ఎమ్మెల్యే సింధూర రెడ్డి ప్రారంభిస్తున్న దృష్ట్యా సాయి భక్తులు, విదేశీయులు, టిడిపి శ్రేణులు భారీగా తరలిరానున్నారు. గురువారం ఉదయం ఈ పార్కును ప్రారంభించేందుకు యంత్రాంగం అన్ని ఏర్పాట్ల చేసింది. పార్కు కు వచ్చే సందర్శకుల కోసం ఫుడ్ కోర్టు కూడా ఏర్పాటు చేశారు.





## రహదారి బాగు చేయాలంటూ రోడ్డెక్కిన గ్రామస్తులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మలకవేళం క్రాస్ పరిధిలో జాతీయ రహదారి మరమ్మ త్తులు నోచక, గోతులు ఏర్పడి రాకపోకలకు ప్రమాద భరితంగా మారిందని, తక్షణమే అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తు చేయాలంటూ బుధ వారం మలకవేముల క్రాస్ లోని గ్రామస్తులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. స్థానిక జాతీయ రహదారి దెబ్బతిని కోతుల మయంగా మారిందని ఈ విష యాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చిన ఫలితం లేదన్నారు. గతవారం మట్టి వేసి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టా రని తద్వారా దుమ్ము ధూళి చెలరేగి వృద్ధులు, చిన్నారులు దుకాణదారులు, గృహస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని, రహదారి గోతులమ యంగా మారడంతో వాహనాలు ప్రమాదా లకు గురి అవుతు న్నాయని, గతంలో పలు రుద్దు చక్ర వాహనదారులు తీవ్ర గాయాల పాలయ్యారన్నారు. తామపడుతున్న ఇబ్బందులను సంబం ధిత అధికారుల దృష్టికి తెచ్చిన ఫలితం లేకపోవడంతో గత్యంతరం లేని స్థితిలో ధర్నా చేయడం జరిగింద న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.

## కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం: సిఐటియు




**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** కార్మికుల హక్కులు సమస్యల పట్ల సిఐటియు నిరంతరం పోరాటాలు చేస్తుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు ఆయన బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో సీఐటీయూ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి హాజరయ్యారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు జడ్పీ.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ సిఐటియు కార్మికుల పక్షాన, కార్మికుల హక్కుల కోసం నిరంతరంగా పోరాడుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల శ్రమతో కార్పొరేట్ల కడుపు నింపుతున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వానికి మొరపెట్టుకున్న పట్టించుకోకపోగా పని గంటలను పెంచుతూ చట్టాలు చేశాయన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని అన్ని రంగాల కార్మిక, ఉద్యోగులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత మహాసభ నుండి దేశావ్యాప్తంగా ఇప్పటి వరకు సిఐటియు చేపట్టిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కార్మిక పోరాటాలకు దిశా నిర్దేశం చేయడం కోసం డిసెంబర్ 29 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో అఖిలభారత మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభల జయప్రదం కోసం జిల్లాలో ఉన్న ఉద్యోగ, కార్మికులందరూ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్ నరసింహులు, కోశాధికారి ఎన్.లక్ష్మీనారాయణ, శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్, అంగన్వాడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిఎస్ శ్రీదేవి, వి.శ్రీదేవి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబు, నరసింహమూర్తి, ముకుంద, ఓబులేసు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు చెన్నకృష్ణమ్మ, కాంతమ్మ సీఐటియు ఆఫీస్ బేరర్స్ సాంబశివ,రాము,బాబ్జాన్, ముత్యాలు,పైపల్లి గంగాధర్, అయూబ్ ఖాన్, పెడబల్లి బాబా తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో వైద్యం అందాలంటే

# ఇలా ఎత్తుకెళ్లాల్సిందే

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో దౌర్భాగ్యమైన పరిస్థితి**

**ఇటీవల అందించిన వీల్ చైర్ లు ఏమయ్యాయి.....**

**పక్కదారి పట్టించేసారా......**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్, నవంబర్ 12:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం అందాలంటే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నీ దాటాల్సిన పరిస్థితి నెలకొంది. వైద్యం అందాలంటే సిబ్బంది రారు వైద్యులు పట్టించుకోరు..... ఇక్కడి నర్సింగ్ సిబ్బంది చూస్తూ ఉంటారే తప్ప రోగులకు కనీస సహాయం అందించాలన్న ఇంగిత జ్ఞానం కూడా వారికి ఉండదు. ఎందుకు నిదర్శనం ఈ వ్యవహారమే..... గొప్పలు చెప్పుకోవడానికి తప్ప రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. వైద్యం అందాలంటే ఇలా ఎత్తుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మంగళవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇది పరిస్థితి. ... ఇటీవల ఓ మహానుభావుడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రెండు లక్షల విలువచేసే 50 వీల్ చైర్లను అందజేశాడు. అవి అందించి వారం గడుస్తున్న ఇప్పటివరకు ఆసుపత్రి ప్రాంగణంలోకి రాలేదు. వాటిని తప్పుదోవ పట్టించారా లేక పక్కదారి పట్టించే అమ్మేశారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలా తప్పుదోవ పట్టించడంలో అత్యంత కీలకంగా వ్యవహరించే ఉన్నతాధికారిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉందంటూ ప్రచారం సాగుతోంది. గతంలోనూ ఆసుపత్రి అనుబంధంగా ఉన్న కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి ఏకంగా అక్కడ అందించిన రక్తాన్ని పక్కవారి పట్టించారని విమర్శలు ఉన్నాయి. ఇలాంటి పక్కదారి పట్టించడంలో ఆరితేరిన సదరు అధికారిని వీల్ చైర్లను కూడా తప్పుదోవ పట్టించారా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు అందుబాటులోకి అందించాల్సిన వాటిని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శిస్తున్నారు.

## విలేఖరి పై దాడి చేయడం హేయమైన చర్య



**తలుపుల, మేజర్ న్యూస్:** చిలమత్తూరు మండ లం ప్రజాశక్తి విలేఖరి శంకరప్ప పై దాడి నిరసిస్తూ బుధవారం తలుపుల స్థానిక పోలీస్ స్టేషన్ నందు స్థానిక విలేకరులు కలిసి ఏఎస్ఐ గుర్రప్ప కు వినతిపత్రం అంద జేశారు. విలేకరులు మాట్లాడుతూ దాడికి పాల్పడిన తెలుగు దేశం నాయకులు నాగరాజు యాదవ్, హరీష్ ల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి చర్యలు పున రావృతం కాకుండా ప్రభుత్వ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాత్రికేయులు కోరా రు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బాదుల్లా, రఘునాథరెడ్డి, ఇమామ్ భాష, రవి, మదన్ మోహన్, అల్లా బక్షు, షామీర్, తదితరులు ఉన్నారు.

## నేరాలు వంక తండాలో కోటి సంతకాల సేకరణ



**నల్లమాడ, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలు పు మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధా నాలు నిరసిస్తూ మండలంలోని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుల ఆధ్వ ర్యంలో నేరాలు వంక తండాలో బుధవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రాజేంద్ర నాయక్ ఆధ్వ ర్యంలో గ్రామ వైఎస్ ఆర్సిపి నాయకులు తో కలిసి కార్యక్రమం నిర్వహించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడిక ల్ కాలేజీల ప్రైవేటీకర ణ రాష్ట్రంలో విచ్చల విడిగా కల్తీ మద్యం విక్రయాలు జరుగు తున్న ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా వారిని ప్రోత్సహించే దిశగా తెదేపా నాయ కులు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అందుకోసం తమ వంతుగా ప్రభుత్వానికి ఈ రెండు విషయాలపై నిరసన తెలియజే యడం ప్రజాసం హక్కుగా ఉండడంతో తమ నాయకులతో కలిసి ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ప్రజా నిరసన కార్య క్రమం పాల్గొనినట్లు తెలిపారు కార్య క్రమంలో గ్రామస్తులు వైయస్సార్సీపి నాయకులు, మహి ళలు పాల్గొన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ప్రజలకు

# ఒరిగింది శూన్యం

- ❖ అబద్ధాలతో గద్దెనెక్కి ప్రజలకు నయవంచన చేయడంలో సీఎం చంద్రబాబు దిట్ట
- ❖ పుట్టపర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి పల్లె కోడలు సింధూర రెడ్డి అభివృద్ధిని మరిచి అమ్యామ్యాల వైపు పయనం
- ❖ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట ఫైర్



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభు త్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు 600 వాగ్దానాలు చేసి అధికారంలోకి రావడం జరిగిందని, అందు లోని సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు ఒక్క హామీనైనా సరియైన రీతిలో అమ్ములు చేశారని సూటిగా ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల, ఆరోగ్యాల బాగోగుల కోసం ఏర్పాటుచేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను అభివృద్ధి పరచలేక ప్రైవేట్ వ్యక్తులకు దారతత్వం చేసి వారి జేబులు నింపుకోవడం కోసం కూటమి ప్రభుత్వం నాయకులు వ్యవహరి స్తున్నారని ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నియోజక వర్గ కేంద్రాలు మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు ర్యాలీలు నిర్వహిం చాలని పిలుపుమేరకు పుట్టపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధ వారం నల్లమాడలో సత్యమ్మ సర్కిల్ నుంచి ర్యాలీగా బయ లుదేరి ఎంపీడీవో కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డికి పత్రం అంద జేశారు. ఈ సందర్భం గానే వారు మాట్లా డుతూ ప్రస్తుతం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లు. ప్రజల బాగోగులు గురించి ఆలోచించ కుండా గాలి మోటార్ల తిరగడం వారికి అలవాటైపోయిందని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన 600 వాగ్దానాలలో మహిళ లకు గ్యాస్ సిలిండర్లు. డ్వాక్రా అక్క చెల్లెమ్మ లకు రుణమాఫీ, రైతులకు సంవత్సరం 20000 చెల్లింపు, విద్యార్థులకు ఫీజులు ఫీజు రీయింబర్స్మెంట్, అమ్మ ఒడి పథకాల కు పేర్లు మార్చి ప్రజలకు అందకుండా నీరుగా ర్చారని విమర్శిం చారు. రాబోవు కాలంలో రాష్ట్రాన్ని అప్పులు ఆంధ్రప్రదేశ్ గా మార్చి ప్రజలకు అధోగతి పట్టించడం వీరి నైజాం గా మారు తుందన్నారు. వేలకోట్ల రూపాయలు అమరా వతి నిర్మాణానికి వెచ్చించి వారి జేబులో నింపుకుంటున్నారని విమర్శించారు. కూటమి నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయ డం ఆపకపోతే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. నియోజ కవర్గంలో కొత్త పింఛన్లు మంజూరు చేసిన దాఖలాలే లేవన్నారు. ఉన్న పెన్షన్లనే మామ కోడలు, ఒకటవ తారీ ఖున ఎర్ర వంకపల్లి లో మొదలుపెట్టి నల్ల సింగయ్య గారి పల్లెలు ఆపి, పుట్టపర్తికి వెళ్లడం వీరికి ఆనవా తిగా మారిందని విమర్శించారు. పుట్టప ర్తిని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. మంజూరైన పనులకు పర్సంటేజ్ ల రూపంలో దండు కుంటున్నారన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర గవర్నర్ కు కోటి సంతకాల ప్రతులను సమర్పించి ఆపేందుకు చివరిదాకా పోరాడుతామన్నారు. కార్యక్రమంలో ఆరు మండలాల వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు మండల కన్వీనర్ ఆదినా రాయణ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొరకల రమణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, రాష్ట్ర నాయకులు టిడి కృష్ణ సుమన్ రెడ్డి (కిట్టు), రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ కుల్లాయినాయక్, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎన్ హెచ్ భాష, అబ్జర్వర్లు, శ్రీధర్ రెడ్డి, కేశవ, నాయ కులు సాంబశివారెడ్డి, గ్రామ కమిటీ అధ్య క్షులు బి గోవింద్ రెడ్డి, మాజీ కన్వీనర్లు కే సూర్యనారాయణ, పి రామాంజనేయులు, ఎంపీపీ సునీత భాయి, ఆంజనే యులు, పుట్టపర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బడా నాగార్జున రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజేంద్రనాయక్, నాగరాజు నాయుడు, కురుమాల రవిచంద్ర రెడ్డి, గంగాపురం రవి, సిద్ధార్థ, గోపాల్ నాయుడు, గోపేపల్లి శ్రీకాంత్ రెడ్డి, డివి రాజు, హరి ప్రసాద్ రెడ్డి, రమేష్ యాదవ్, గంగి నాయుడు, శివన్న , కే లక్ష్మీ నారాయణ, చిన్న రాముడు, మహిళా నాయకురాలు మోదీ నమ్మ ,జయమ్మ, చిన్నాదేవి, ఆరు మండలాల నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

# పీపీపీ తోనే మెడికల్ కాలేజీల నిర్మాణం

- ●రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి
- ●ఉనికి కోసం జగన్ అండ్ బ్యాచ్ డ్రామాలు
- ●నాడు మెడికల్ కాలేజీలను జగన్ ఎందుకు నిర్మించలేక పోయాడు..?
- ●కల్తీకి కేరాఫ్ అడ్రాస్ తాడేపల్లి ప్యాలెస్
- ●అభివృద్ధి ప్రధాత చంద్రబాబు




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఉనికి కోసం వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని, ఎట్టి పరిస్థితుల్లోనైనా పీపీపీ మోడల్ లో మెడికల్ కాలేజీలు నిర్మించి తీరుతామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూ ఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. కల్తీ మద్యం తయారీలో అన్ని వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయని, కల్తీ నెయ్యి ఘటనలో అన్ని కళ్లూ ఆ ప్యాలెస్ వైపే చూస్తున్నాయని, కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ ప్యాలెస్ అని మంత్రి విరుచు కుపడ్డారు. పెనుకొండ పట్టణంలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఆపై విలేకరులతో మాట్లా డారు. 17 మెడికల్ కాలేజీల నిర్మాణమం టూ అట్టాహాసంగా భూమి పూజ చేసిన జగన్ వాటిని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు2014-19లో అప్పటి చంద్ర బాబు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి గాలికొదిలేశాడన్నారు. రాజధాని అమరావ తిని, పోలవరాన్ని, బీసీ గురుకులాలను, టిడ్కో ఇళ్ల నిర్మాణాల నుపట్టించుకోలేదన్నారు. బీసీగురుకులాలు, టిడ్కో ఇళ్లు చంద్ర బాబు ప్రభుత్వ హయాంలోనే 70, 80 శాతం పూర్తయ్యా యని, నిధులున్నా ఆ నిర్మాణాలను పూర్తిచేయకుండా జగన్ అభివృద్ధిని అడ్డుకున్నాడని విమర్శించారు. చంద్రబాబుకు పేరు వస్తుందపే ఆ నిర్మా ణాలను అర్ధాంతరం విడిచిపెట్టేశాడన్నారు. అభివృద్ధి నిరోధకుడు జగన్ అని మంత్రి సవిత ఘాటుగా విమర్శించారు.

**జగన్ ఎందుకు పూర్తి చేయలేదు..?**

ప్రచార ఆర్భాటం కోసం 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నా మంటూ ఓ బూటకపు భూమి పూజ చేశాడని జగన్ పై మంత్రి సవిత మండిపడ్డారు. పీపీపీ మోడల్ అయితేనే మెడికల్ కాలేజీలు పూర్తవుతాయన్న విషయం జగన్ కు తెలుసన్నారు, కాని, రాజకీయ ఉనికి కోసం మెడికల్ కాలేజీలపై కోటి సంతకాల సేకరణ అంటూ డ్రామా మొద లెట్టాడన్నారు. మెడికల్ కాలేజీలకు భూమి పూజ చేసిన వ్యక్తి, వాటి నిర్మా ణాలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కల్తీ మద్యం తయారీలో అన్ని వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయని, కల్తీ నెయ్యి ఘటనలో అన్ని కళ్లూ ఆ ప్యాలెస్ వైపే చూస్తున్నాయని, కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ ప్యాలెస్ అని విమర్శించారు.

**మా పాలనలో కక్ష సాధింపుల్లేవ్...**

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. జగన్ హయాంలో భూమి పూజ చేసిన వది లేసిన మూడు లక్షల ఇళ్లను పూర్తి చేసి, పేదోడి సొంతింటి కలను సీఎం చంద్ర బాబునెరవేర్చారన్నారు. జగన్ మాదిరిగా కాకుండా, పేదల ఇళ్ల పూర్తికి సీఎం చంద్రబాబు నిధులు మంజూరు చేశారన్నారు. ఇదీ సీఎం చంద్రబాబు పాలనా దక్షతకు, దార్శనికతకు నిదర్శనమన్నారు.

**పీపీపీ మోడల్లో నిర్మించి తీరుతాం..**

మొదటి విడతలో పది మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో నిర్మించి తీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు. మెడికల్ కాలేజీలను త్వరగా నిర్మించి, విద్యార్థులకు, వైద్య సేవలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. దేశంలో ఎన్నో అభివృద్ధి పనులను పీపీపీ మోడల్ లోను చేపడుతున్నారన్నారు. ఈ విషయం జగన్ కు తెలుసని, రాజకీయ ఉనికి కోసం కోటి సంతకాలు, ఆందోళనలు అంటూ డ్రామా రాజకీయాలు చేస్తున్నారని జగన్ పైనా, వైసీపీ నాయకులపైనా మంత్రి సవిత విరుచుకుపడ్డారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# నిరసన ర్యాలీకి కదం తొక్కిన రుద్రంపేట ఎంపీటీసీ, నేతలు

**భారీ ఎత్తున తరలివచ్చిన రుద్రంపేట పంచాయతీ సభ్యులు**

**ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ నేతృత్వంలో భారీగా కదలిన నాయకులు**

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 12:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం నగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ కార్యక్రమానికి రుద్రంపేట పంచాయతీకి సంబంధించిన వైఎస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున కదం తొక్కారు. రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ నేతృత్వంలో భారీగా వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం పేదలకు ప్రభుత్వ వైద్య విద్యను దూరం చేయాలని కుట్ర చేస్తోందని వారు మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయకుండా ఆపేందుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి తెలిసే విధంగా అనేక నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని అందులో భాగంగా బుధవారం నిర్వహించిన నిరసన ర్యాలీ ఉవ్వెత్తున ఎగిసిందని తెలిపారు. రానున్న కాలంలో మరింత ఉధృతంగా కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా అధ్యక్షుడు ఆదేశాలతో విజయవంతం చేస్తున్నట్లు వారు వెల్లడించారు. వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ర్యాలీలో రుద్రంపేట పంచాయతీ నుండి ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి మరియు రుద్రంపేటవైసీపీ నాయకులు కార్యకర్తలు, చంద్రశేఖర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రమణారెడ్డి, రామచంద్ర రెడ్డి, బుల్లెట్ లక్ష్మీనారాయణ రెడ్డి, సంజీవులు, నాగరాజు, వెంకట్రాముడు, కాజా, షేక్ షా వలి, షాషావలి, వేటూరి రామ్మూర్తి, పరంధామా, వెంకటేష్ స్వామి, అక్కమ్మ, జయమ్మ, ఆరిఫా, హసీనా, సిమ్మి, బిబిజాన్, తదితరులు పాల్గొనడం జరిగినది.

# ప్రజా వైద్యం.. ప్రజల హక్కు

**కోటి గళాలు ఏకమై... ప్రైవేటీక రణకి వ్యతిరేకంగా**

**పెనుకొండలో నిరసన గళం..**

**వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుతో మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకి వ్యతిరేకంగా మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు రాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి బుధవారం పెనుకొండ మెడికల్ కాలేజ్ నుంచి ఆర్డీవో ఆఫీస్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, ఆర్డిఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉషాశ్రీ చరణ్ మీడియాతో మాట్లాడుతూ ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సంకల్పం తో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీ నిర్మాణానికి అడుగు లు వేసింది వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనే ఆన్నారు. వాటిలో 7 కాలేజీల నిర్మాణం పూర్తి కాగా,5 కాలేజీ ల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయి. మరో 10 కాలేజీల నిర్మాణం పనులు వివిధ దశాల్లో ఉన్నాయి. వైద్య విద్యను అభ్యసించా లనుకునే పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తూ, పిపిపి పేరుతో 10 కొత్త మెడికల్ కాలేజీలు ప్రైవేటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ విధంగా రాష్ట్రానికి చాలా అన్యాయం చేయడమే కాకుండా వైద్య విద్య అభ్యసిం చాలన్న పేద విద్యార్థుల ఆశపై కూటమిప్రభుత్వం నీళ్లజల్లతోందన్నారు. పెనుకొండలో అయితే దాదాపు 60 ఎకరా లకు పైగా విస్తీర్ణంలో మెడికల్ కాలేజ్ ఉండగా ఎకరానికి 100 రూపాయలకే వాటిని ప్రవేట్ వ్యక్తులకు దార దత్తం చేస్తుంటే, ఇక్కడున్న మంత్రి సవిత కమిషన్లకు కక్కుర్తి పడి, ప్రైవేట్ వ్యక్తులతో కలిసి మెడికల్ కాలేజీను అమ్మడానికి సిద్ధమైందన్నారు. ఈ ప్రభుత్వా నిర్వాకం వల్ల ఉచిత వైద్య సేవలు దూరమై పేద రోగులు, మెడికల్ సీట్లు కోల్పోయి విద్యార్థులు నష్టపో



తున్నారు. మెడికల్ కాలేజీకి అను బంధంగా ఏర్పడే నర్సింగ్ కాలేజీ ల వల్ల, పారా మెడికల్ తో పాటు, వైద్య పరమైన శిక్షణ సంస్థల వల్ల అక్కడ ఒక మెడికల్ హబ్ ఏర్పడుతుంది, తద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ఇంకా వీటన్నిటి ద్వారా మెడికల్ కాలేజీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగు తాయి. మొత్తం మీద ఈ పెనుకొండ ప్రాంతం ఎంత అభివృద్ధి చెందుతుంది. దీన్ని గట్టిగా నమ్మిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు 8480 కోట్ల అంచనా వ్యయంతో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలు పెట్టారు. వైయస్సార్సీపి ప్రభుత్వం దిగిపోయే నాటికి వాటిలో దాదాపు 3 వేల కోట్ల విలువైన పనులు జరిగాయన్నారు. మరోవైపు రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో మెడికల్ సీట్లు కోల్పోతుంది. గత ఏడాది 750 ఎంబిబిఎస్ సీట్లు సమకూర్చాల్సి ఉన్న, చంద్రబాబు ప్రభుత్వ కక్షపూరిత విధానాల తో, 700 సీట్లు కోల్పోయాం, 2025 - 26 లో 1750 సీట్లు.. అలా మొత్తం 2450 మెడకలు సీట్లు మన పిల్లలు కోల్పోతున్నా రన్నారు. వీటన్నిటి నైపద్యంలో ప్రభుత్వం తక్షణమే నిర్ణయానికి వెనక్కి తీసుకోవాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తి చేసి, అన్నిటిని ప్రభుత్వమే నిర్వహించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఉషశ్రీ చరణ్ అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్సీపీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఢిల్లీ పేలుళ్ల ఘటనపై దిగ్భ్రాంతి కి గురి చేసింది



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీ పంలో జరిగిన కారు పేలుడు ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందని, కారు పేలుడు ఘటన ను మండల బీసీ సంఘం అధ్యక్షుడు కదిరిసాని దేవేంద్ర గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ మేర కు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశా రు. ఢిల్లీ పేలుడు తనను తీవ్ర దిగ్భ్రాం తికి గురిచేసిందని ఈ దుర్ఘటనలో దాదాపు 12 మంది అమాయ కులు ప్రాణాలు కోల్పోవడం బాధాక రమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపు తూ త్వరగా కోలుకో వాలని ఆకాంక్షిస్తు న్నానన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన వారు ఉగ్రవాదులైన మరి ఎవరైనా శిక్ష అనుభ వించక తప్పదన్నారు. ఉగ్రవాదులను మట్టు పెట్టడం కోసం ఎంతవ రకైనా ప్రధానమంత్రి మోడీ వెళ్తారన్నారు.

## ర్యాపిడో ఆఫీసును ముట్టడించిన ఆటో కార్మిక సంఘాలు

**నివ్వెర పోయిన వాహన తనిఖీ అధికారులు**



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 12:** అనంతపురం నగరంలోని ఫస్ట్ రోడ్ లో ఉన్న ర్యాపిడో ఆఫీస్ ను సిఐటియు మరియు ఏఐఎఫ్ టి యు ఆటో యూనియన్స్ ఆధ్వర్యంలో ముట్టడించారు. గత సంవత్సరకాలంగా యూనియన్ల ఆధ్వర్యంలో ర్యాపిడో ప్రైవేటు సంస్థకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన వాహన తనిఖీ అధికారులు, పోలీస్ ఆఫీసర్లు ఎటువంటి చర్యలు తీసుకోనందువలన ఆటో యూనియన్ కార్మికులు పెద్ద ఎత్తున ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ర్యాపిడొ సంస్థ కార్యాలయాన్ని ముట్టడించారు . ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ చదువుకున్న ఉద్యోగాలు లేక ఉపాధి అవకాశాలు దెబ్బతిని నగరంలో బ్రతుకుదామని వచ్చి ఇక్కడ ఆటో డ్రైవర్లుగా నిజాయితీగా ఉన్నటువంటి మాకు ఎక్కడో ఒక సంస్థను ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున మా కడుపులు కొడుతున్న ర్యాపిడో మీద ప్రభుత్వం ఇటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. ఆటో డ్రైవర్లు పొట్ట కొడుతున్న ర్యాపిడో సంస్థ ఆఫీస్ ను ఆటో డ్రైవర్స్ ఆధ్వర్యంలో ముట్టడించ గా ట్రాన్స్పోర్ట్ అధికారులైన బ్రేక్ ఇన్స్పెక్టర్ సునీత గారు ఆఫీస్ వద్దకు చేరుకోవడం జరిగింది. ఆఫీసులో ఉన్న సిబ్బందికి ర్యాపిడో లో తోలే టూ వీలర్ మరియు ఆటో సమాచారం ఇవ్వమని అడగగా లిఒక్క నగరంలోనే చట్ట విరుద్ధంగా దాదాపు 14 వేల టూ వీలర్స్ ర్యాపిడో తోలుతున్నాయి. ఇందులో ఏ ఒక్క బండికి కానీ ఇన్సూరెన్స్ మరియు ఫిట్ సర్టిఫికేట్ అలాగే బండి ఒకరి పేరు మీద ఉంటే యాప్ ఇంకొకరి పేరు మీద ఉంటుంది. బ్రేక్ ఇన్స్పెక్టర్ గారే స్వయానా ర్యాపిడో బుక్ చేయించి ఈ విషయాన్ని కళ్లారా చూసారు. మరియు ఫిట్నెస్ సర్టిఫికేట్ లేని దాదాపు ఆటోలు దాదాపు 2900 వందలు ఉన్నాయి. ఇన్స్పెక్టర్ గారు తక్షణమే 24 గంటల లో టూవీలర్ మరియు ఆటోలకు సంబంధించిన అలాగే ర్యాపిడో అనుమతికి చెందిన రికార్డ్స్ ను అందజేయాలన్నారు. అలాగే ఈ విషయం పై పూర్తి సమాచారం వచ్చేంతవరకు ర్యాపిడో బంద్ చేయాలని సిబ్బందికి తెలియజేశారు. ఒకవేళ రాపిడో ఆన్ చేసిన సీజ్ చేస్తామని హెచ్చరించారు . ఈ సందర్భంగా వాహన తనిఖీ అధికారి సునీత గారు ఆటో యూనియన్ కార్మికులతో మాట్లాడుతూ రెండు రోజుల్లో మీతో చర్చించి విషయాన్ని పరిష్కరిస్తామని తెలపడంతో కార్మికులు ముట్టడి కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ అజం భాష కార్యదర్శి ఎన్టీఆర్ సీనా కోశాధికారి ఎస్ ఆదినారాయణ మహిళా కన్వీనర్ స్వాతి ఏఐఎఫ్టీయూ ఆటో యూనియన్ నగర అధ్యక్షులు హాజీవలి కార్యదర్శి రాజు రైతుకులి సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆటో యూనియన్ నాయకులు బంగారు నాగరాజు, సురేష్ వడ్డే నాగరాజు, రఘు, సీనా మదార్ వలి మరియు డ్రైవర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పి పి పి విధానానికి వ్యతిరేకంగా ప్రజాఉద్యమ ర్యాలీ

**మడకశిర, మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం పి పి పి విధానానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమ ర్యాలీని నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుతగా పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం అంబేద్కర్ సర్కిల్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీని చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట వందలాది మంది వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో డిప్యూటీ తహసీల్దార్ నరేష్ కు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలకప్ప మాట్లాడుతూ,పి పి పి పేరుతో రాష్ట్రంలో పది మెడికల్ కళాశాలల ప్రైవేటికరణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని తక్షణమే విరమించాలన్నారు.. నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తి చేసి ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలన్నారు. తద్వారా పేద విద్యార్థుల కల నెరవేరుతుందన్నారు. ఈ పి పి పి విధానం వల్ల రాష్ట్రంలోని పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. దేశంలో ఎక్కడా మెడికల్ కాలేజీలో పిపిపి విధానం లేదన్నారు. గోవా,ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు పి పి పి విధానంపై అమలుపై ప్రత్యేక చొరువా చూపినప్పటికీ తీవ్ర ప్రజా వ్యతిరేకతతో ఆ పద్ధతి పై ఆ రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కు తగ్గాయన్నారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీ ల నిర్మాణానికి అడుగులు వేసిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఏడు ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తి అయిందన్నారు. ఐదు కాలేజీల్లో అడ్మిషన్లు కూడా గత వైసిపి ప్రభుత్వం



లోనే ప్రారంభం అయ్యాయన్నారు. మరో 10 కాలేజీల నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం లోనే విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం,నంద్యాల మెడికల్ కళాశాలలో 2023-24 లోనే తరగతులు ప్రారంభం కాగా 750 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన గుర్తు చేశారు. పులివెందుల, పాడేరు మెడికల్ కాలేజీల పనులు కూడా పూర్తికాగా నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 2024- 25 లో వాటిలో తరగతులు ప్రారంభం కావాల్సి ఉందన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేయడమే కాకుండా వైద్య విద్య అభ్యసించాలన్న పేద విద్యార్థుల ఆశపై ప్రభుత్వం నీళ్లు జల్లిందన్నారు. గత వైసిపి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాల నిర్మాణానికి 8480 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మెడికల్ కళాశాలల నిర్మాణ పనులను మొదలుపెట్టారన్నారు. ఈ పి పి పి విధానాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలను కూడా ప్రభుత్వమే పూర్తిచేసి నిర్వహించాలని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, ఐదు మండలాలకు సంబంధించిన అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు,వైఎస్ఆర్సిపి పంచాయతీ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వైయస్సార్సీపి కుటుంబ సభ్యులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా మండల విఆర్వోల కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా మొహిద్దిన్ భాష



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని రెవెన్యూ గ్రామాల వీఆర్వోలు సమావేశమై మండల వీఆర్వో కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా ఎస్. మోహిద్దీన్ భాష, ఉపాధ్యక్షులుగా పి. గంగాధర్ , కార్యదర్శిగా వి. రఘునాథరావు, కోశాధికారిగా ఎస్. సాయి వర్ధన్, సంయుక్త కార్యదర్శిగా టి. చాంద్ బాషాలతో పాటు కమిటీ సభ్యులుగా మిగిలిన వీఆర్వోలను ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని వీఆర్వోల సమస్యల పరిష్కారానికి సంఘం తరపున కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన మండల విఆర్వో కమిటీకి అధికారులు అభినందనలు తెలియజేశారు.

## అక్రమ కేసులతో ఆర్థికంగా చితికిపోయాను

### మంత్రిలోకేష్ ఎదుట వాపోయిన బాధితుడు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్మూల గ్రామాలైన సిరగారిపల్లి, కొండగ ట్టుపల్లి తదితర గ్రామాలల్లో తెలు గుదేశం పార్టీ కార్య కర్తగా సేవలందిస్తున్న తనను ఆర్థికంగా, రాజకీయంగా దెబ్బ తీయాలనే ఆలోచన తో గత వైకాపాలనలో అక్రమ కేసులు బనా యించారని, తద్వారా ఆర్థికంగా దెబ్బతిన్న తనను ఆదుకోవాలని మండల పరిధిలోని సిరగారిపల్లికి చెందిన రవీంద్ర రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎదుట తన గోడు విని పించారు.మంగళవారం అమరావతిలోనీ సచివాలయంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తన బాధ వెల్లబోసు కున్నట్లు రవీంద్ర తెలిపారు. విద్యార్థి దశ నుండి సుమారు పాతిక సంవత్సరా లుగా తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ గల కార్యకర్తగా సేవలంది స్తున్నానని, తమ పంచాయతీలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న తనను వేధించాలనే ఆలోచ నతో, ఆర్థికంగా రాజకీయంగా దెబ్బ తీయాలని ఆలోచ నతో గత ఎన్నికల సమయంలో వైకాపా నాయకులు తనపై అక్రమంగా హత్య కేసు బనాయించారన్నారు. వ్యవసాయ ఆధా రంగా జీవనం సాగిస్తు న్న తాను కేసుల వలన ఆర్థికంగా నష్టపోయానని తనను ఆదుకోవాలని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం అందించి నట్లు రవీంద్ర తెలిపారు. ఈ సమావే శంలో తనతో పాటు రాల్లంతపురం గోపాల్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారన్నారు.

## జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు

# భాష్యం విద్యార్థి ఎంపిక

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం నగరం నందు గల భాష్యం విద్యాసంస్థలలో చదువుతున్న కార్తీక్ ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అకాడమీ వారు నిర్వహించిన బ్యాట్మెంటన్ పోటీలలో అండర్ 11భాష్యం స్కూల్ విద్యార్థి కార్తీక్ జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. నవంబర్ ఒకటో తారీఖున స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. కార్తీక్ తండ్రి మాట్లాడుతూ.. భాష్యం స్కూల్లో విద్యార్థులకు విద్యతోపాటు ఆటల్లో కూడా అక్కడ సిబ్బంది ప్రోత్సహిస్తారని ఇది చాలా ఆనందదాయకమని కార్తీక్ తండ్రి కొనియాడారు ఇది కార్తీక్ విజయం ఒకటే కాదు స్కూల్ విజయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, అనంతపురం జిల్లా జడివో రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం, సిబ్బంది, పాల్గొని ట్రోఫీలను సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.




## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

**శింగనమల,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శింగనమలలో నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో 'ప్రజా ఉద్యమం' నిరసన ర్యాలీ నిర్వహించారు. మసూద్ స్వామి దర్గా నుంచి బస్టాండ్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ కార్యక్రమంనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు. ఈ సందర్భంగా శైలజానాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దోచుకోవడం,దాచుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళ్తోందన్నారు. వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో రూ.8 వేల కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి ఏడు కళాశాలలను అందుబాటులోకి తెచ్చారని గుర్తు చేశారు. మిగిలిన 10 మెడికల్ కాలేజీల్లో 30 శాతం నుంచి 70 శాతం వరకు పనులు చేసినట్లు చెప్పారు. కానీ, చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 10 కళాశాలలను తన బినామీలు, బంధువులు, వర్గీయులకు కట్టబెట్టేందుకు ప్రైవేట్‌పరం చేయడానికి జీవో విడుదల చేశారన్నారు. దీని కారణంగా పేద ప్రజలకు వైద్య విద్యతో పాటు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులో ఉండదని తెలిపారు. వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కోవిడ్ ఉన్నా వైద్య రంగంలో అనేక సంస్కరణలు తెచ్చారని గుర్తు చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో వేలాది పోస్టులు



భర్తీ చేయడమే కాకుండా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను తెచ్చారన్నారు. ఆరోగ్యశ్రీ బలోపేతం చేశారని తెలిపారు. చంద్రబాబు వచ్చాక వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణకు ప్రజా ఉద్యమం కొనసాగుతోందని, ఇప్పటికే కోటి సంతకాల సేకరణకు పార్టీలకు అతీతంగా మద్దతు వస్తోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీల్లో లక్షలాది మంది భాగస్వాములయ్యారని తెలిపారు.ఇప్పటికైనా చంద్రబాబు మేల్కొని జీవోను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహించాలన్నారు.ర్యాలీ అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**మడకశిర, మేజర్ న్యూస్:** కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు నాయకులకు అండగా నిలిచి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బుధవారం నియోజకవర్గ పరిధిలోని రాయపురం, కరికెర, సి కొడిగేపల్లి పంచాయతీల నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇప్పటివరకు ప్రతి గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు, మంజూరు చేసిన నిధుల గురించి గ్రామ ప్రజలకు వివరించాలన్నారు. భవిష్యత్తులో గ్రామాలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలపై వారు చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరే విధంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.. గ్రామాలలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను ఎమ్మెల్యే నాయకులు కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు., గ్రామాలలో నాయకులు కలిసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని నాయకులకు ఆయన సూచించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని నాయకులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సూచించారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మార్కెట్ చైర్మన్ గురుమూర్తి, మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సాగునీటి సంఘం అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయల్లో ప్రజల భద్రత కొరకు కెమెరాలు ఏర్పాటుచేయాలి



**పరిగి మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు బ్యాంకులు నిత్యం ప్రజలు విద్యార్థులు అవసరాల నీమీత్తం వస్తుంటారు వాళ్ళ భద్రత కోసం ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు బుధవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పరిగి పోలీసులు ఎస్ఐ రంగడు యాదవ్ శ్రీనివాస్ ట్రైనీ ఎస్ఐ సతీష్ అధికారులకు నోటీసులు ఆదించారు.

## అడిగినంత డబ్బు ఇవ్వకపోతే.. గుడిసెలను తొలగిస్తామంటున్నారు

**- అడిగితే దాడులు, బెదిరింపులకు పాల్పడుతున్నారు**

**- ఉప్పరపల్లి సర్వే నెం: 215లో గుడిసెలు వేసుకున్న పేద మహిళల ఆవేదన**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే... గుడిసెలు తొలగిస్తామని మా పై ఓబులరాజు, శీన, ఆదిశేషు, నరేంద్రలు దాడులు చేస్తూ.. బెదిరింపులకు పాల్పడుతున్నారని అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయితీ సర్వే నెం.215 లో గుడిసెలు వేసుకున్న పేద మహిళలు రమాదేవి బాయీ, సౌజన్య, మేరీలు వాపోయారు. బుధవారం వారు నగరంలో విలేకరులతో తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. గత రెండు నెలల నుంచి ఉప్పరపల్లి పంచాయతీలోని సర్వే నెం. 215 లో సంఘాల నాయకులు ఆధ్వర్యంలో గుడిసెలు వేయించారని, నగరానికి దగ్గర అని తాము కూడా ఎంతో ఆశపడి.. గుడిసెలు వేసుకున్నామని.. నాయకులకు ఒక్కొక్క గుడిసెకు.. దాదాపు 50 మందితో రూ. 5000 చొప్పున వసూలు చేశారని, మరలా ఇప్పుడు నాయకులు ఓబుల రాజు, శీన, ఆదిశేషు, నరేంద్ర తదితరులు మళ్లీ ఇప్పుడు డబ్బులు ఇవ్వాలని.. లేకపోతే గుడిసెలను తొలగిస్తామని.. రోజూ మా గుడిసెల దగ్గరకు వచ్చి.. బెదిరించి.... మహిళలతో దాడులు చేయిస్తున్నారని... చివరకు మా తాళిబొట్లు కూడా తెంచుతున్నారని... రోజురోజు మేము భయాందోళనతో జీవిస్తున్నామని.. పోలీసులకు తెలిపిన .. బెదిరింపులు ఆగడం లేదని పేద మహిళలు వాపోయారు. కూలి పనులు చేసుకునే.. తాము.. ఎప్పుడు.. అడిగితే.. అప్పుడు.. ఎక్కడి నుంచి డబ్బులు తెచ్చి వాళ్ళని.. ఇప్పటికే అప్పులు చేసి డబ్బులు ఇచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి.. మాకు న్యాయం చేయాలని బాధిత మహిళలు కోరుతున్నారు.

## ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలి..

# ఆపై ఐక్యంగా జీవించాలి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్య కర్తలు సానిభూ తిపరులు ఎన్నికల సమయంలో రాజకీ య విభేదాలు పాటించినా, ఎన్నికల అనంతరం అందరూ సామరస్యంగా మెల గాలని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ముది గుబ్బ రూరల్ సీఐ శ్యామారావు పేర్కొ న్నారు. బుధవారం మండల పరిధిలోని రాజకీయ సమస్య ఆత్మక గ్రామంగా పేరు గాంచిన మండలం లోని మంగళమడకలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గార్డెన్ సెర్చ్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వ హించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ అభిరుచి, రాజకీయ పక్షాల సిద్ధాంతానికి ఆకర్షితులై రాజకీయ పార్టీలకు అండగా నిలవడం సాధారణం గా జరిగేది అని, ఎన్నికల సమయంలో రాజకీయ విభేదాలు అనుసరించిన ఎన్నికల అనంతరం గ్రామంలోని అందరూ ఐక్యంగా



సుఖశాం తులతో జీవించాలని, రాజకీయ కక్షలను వీడాలని తెలిపారు, శాంతి భద్రతలకు , విఘాతం కలిగించేలా, అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడిన, రాజకీయ విభేదాలతో ఘర్షణలకు దిగిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామం లోని పలు అనుమా నాస్పద ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక పార్టీ ఇంచార్జ్‌గా నేను కార్యక్రమాలు చేయకూడదా..?



- నా ర్యాలీని ఎలా అడ్డుకుంటారు..
కేతిరెడ్డి పెద్దారెడ్డి పోలీసులతో వాగ్వాదం
- గత వైసీపీ పాలనలో పెద్దారెడ్డి ఏం చేశారు
- కేతిరెడ్డిని ఎక్కడ అడ్డుకోవడం లేదు
-డ్రామాలు చేస్తే ఊరుకోం
- ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో టిడిపి, వైసిపి పార్టీ వర్గాలు బుధవారం పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైసిపి పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరు అనే పేరుతో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనకు పిలుపునిచ్చింది.మరోవైపు పట్టణ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. మెడికల్ కళాశాల ప్రైవేటుకలను నిరసిస్తూ వైసిపి తలపెట్టిన ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని భావించిన పోలీసులు ముందస్తు జాగ్రత్తగా వైసిపి పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గృహ నిర్బంధం చేశారు. ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు సృష్టించేశారు. దీంతో పోలీసుల తీరుపై కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు."ఒక పార్టీ ఇన్‌ఛార్జిగా నేను కార్యక్రమం చేసుకోకూడదా? నా ర్యాలీని ఎలా అడ్డుకుంటారు?" అంటూ ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డికి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. శాంతి భద్రతల దృష్ట్యానే ఈ నిర్ణయం తీసుకున్నామని పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, ఆయన శాంతించలేదు. తనను ఎందుకు అడ్డుకుంటున్నారో లిఖితపూర్వకంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసుల అనుమతితోనే యాడికి మండలానికి చేసే కార్యక్రమాన్ని మార్చుకున్నామని తెలిపారు. మీరే అనుమతి ఇచ్చి ఎలా అడ్డుకుంటారని కొద్దిసేపు పెద్దారెడ్డి కి పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం కేతిరెడ్డి మాట్లాడుతూ నేను అధికారంలోకి వస్తే ఫ్యాక్షన్ చేస్తానని అంటున్నారు. నాకు దేవుడు మళ్లీ అవకాశం ఇస్తే మీ కోరిక కచ్చితంగా నెరవేరుస్తానని హెచ్చరించారు.

## గత వైసీపీ పాలనలో పెద్దారెడ్డి ఏం చేశారు - ఎమ్మెల్యే జెసి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అశ్విత్ రెడ్డి మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వ పాలనలో కేతిరెడ్డి పెద్దారెడ్డి ఏ అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో నియోజకవర్గ అభివృద్ధి కి నోచుకోలేదని ఆరోపించారు. అసలు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే తప్పేముందని ఆయన ప్రశ్నించారు. కేతిరెడ్డిని తాము ఎక్కడ అడ్డుకోవడం లేదని అన్నారు. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారు అని తెలిపారు.కేతిరెడ్డి ఇప్పటికీ కూడా ఫ్యాక్షన్ చేయాలంటే ఏ కాలంలో ఉన్నారో ఒక్కసారి చూసుకోవాలని హితవు పలికారు. అసలు ఆయన వెంట ఎంతమంది వస్తారని ప్రశ్నించారు. లేకపోతే తాడిపత్రి నియోజకవర్గంలో కేతిరెడ్డి కత్తి పట్టి తిరగగలడా అని ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రిలో కేతిరెడ్డి డ్రామాలు చేస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటి వద్ద బారికెట్లు ఏర్పాటు చేసి భారీగా పోలీసులు మోహరించారు.



# వైఎస్ఆర్సిపి నాయకుల నిరసన ర్యాలీ

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం కదిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బిఎస్ మక్బూల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులు రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, ఇతర నాయకులు ప్రజా ఉద్యమం పేరుతో పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఆపై స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 17 మెడికల్ కళాశాలలో నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అయితే రాష్ట్రంలో ఏర్పడిన కూటమి సర్కార్ మెడికల్ కళాశాలను పిపిపి విధానం ద్వారా నిర్మించడం వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. పిపిపి విధానాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోటీ సంతకాల సేకరణ ఉద్యమాన్ని సైతం చేపట్టామని నాయకులు పేర్కొన్నారు. కూటమి సర్కార్ ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ పరిశీలక్కులు రమేష్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ బాబ్జాన్, మండలాల కన్వీనర్లు మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, డీకే బాబు, మణికంఠ నాయక్, రంగారెడ్డి, రవీంద్రారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# మాల మహానాడు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**తలుపుల, మేజర్ న్యూస్ :** ఈనెల 16న మాల మహానాడు రాష్ట్ర మహాసభలను అన్నమయ్య జిల్లా మదనపల్లి లో నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర కమిటీ సభ్యులు కొప్పుల రామచంద్ర తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్క రించారు. ఈ మహాసభలకు రాష్ట్ర నాయకులతో పాటు జాతీయ నాయకుల సైతం హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్రం లోని మాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఎస్సీ వర్గీకరణ ద్వారా జరిగిన అన్యాయం, మాలలపై దౌర్జన్యం, ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి తదితర అంశాలపై చర్చించడంతో పాటు వివిధ అంశాలపై తీర్మానాలు సైతం చేయడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోని మాల మహానాడు నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాలలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి అంజన బాబు, నాయకులు ఎల్వి రమణ,, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు పట్టణంలో వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాషా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.జయంతి వేడుకల్లో సందర్భంగా ఫయాజ్ భాషా తన నివాసంలో అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు.భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కాలో నేడు నవంబర్ 11జన్మించారని తెలిపారు. అలాగే దేశంలోని ప్రతి పౌరుడికి విద్యను అందించాలని లక్ష్యంతో ప్రాథమిక విద్య కోసం కృషి చేశారన్నారు. ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవంగా నేడు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్ భాషా ట్రస్ట్ సభ్యులు, ముస్లిం సోదరులు, వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.